

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..
హుండీ ఆదాయం రూ.3.66 కోట్లు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



ఇరాన్‌ను అణ్వాయుధ దేశం కాకుండా అడ్డుకోవడమే లక్ష్యం

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 141 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 20-07-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఎంఓయూను అమెరికానే ఉల్లంఘించిందన్న ఇరాన్

- ట్రంప్ సంతకానికి విలువే లేదన్న మాట ఇరాన్ సుప్రీం లీడర్ సెటైర్లు!
- దీంతో ట్రంప్ సంతకానికి విలువే లేదని తేలిందన్న సుప్రీం లీడర్
- ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరి అంటూ విమర్శలు
- ఒత్తిడి తీసుకురావాలని యత్నిస్తే మరచిపోలేని గుణపాఠం నేర్పుతామని హెచ్చరిక



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకానికి ఎలాంటి విలువ లేదని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ విమర్శించారు. ఇటీవల ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి అవగాహన ఒప్పందం (ఎంఓయూ)ను అమెరికానే ఉల్లంఘించిందని ఆరోపించారు. దీంతో ట్రంప్ సంతకం విలువలేనిదనే విషయం మరోసారి రుజువైందని అన్నారు. - మిగతా 2 లో

## న్యూయార్క్ లో అడుగుపెడితే నెతన్యాహు అరెస్ట్?

మేయర్ సంచలన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ఫైర్!

- ఐరాస సదస్సు కోసం న్యూయార్క్ రానున్న ఇజ్రాయెల్ ప్రధాని
- నెతన్యాహును అరెస్ట్ చేసే విషయమై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామన్న న్యూయార్క్ మేయర్
- మేయర్ జోహ్రాన్ మామ్దానీ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఇజ్రాయెల్ శ్రేణులు



ఐక్యరాజ్యసమితి సదస్సు కోసం న్యూయార్క్ రానున్న ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును అరెస్ట్ చేసే అంశంపై - మిగతా 2 లో

## రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్

కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



- రామాయపట్నం పోర్టుపై టీడీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న జగన్
- భారీ నష్టానికి పోర్టును ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- రూ.4929 కోట్ల ప్రాజెక్టును రూ.1500 కోట్లకే అమ్ముతున్నారని విమర్శ
- టీడీపీ పెద్దల జేబులు నింపడానికే ఈ స్కామ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- ఇదేం అర్థశాస్త్రం అంటూ చంద్రబాబును సూటిగా ప్రశ్నించిన జగన్

రామాయపట్నం పోర్టు విషయంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత - మిగతా 2 లో

# నిన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

- 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు సీఎం చంద్రబాబు అభినందనలు
- విజేతలపై అభినందనల వర్షం
- తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలు గర్వకారణమన్న ముఖ్యమంత్రి
- కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి మూలస్తంభాలని వ్యాఖ్య
- తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష



72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఒక

## తిరుమలలో గదుల కేటాయింపు ఇక సులభతరం

టీటీడీ కొత్త విధానం పూర్తి వివరాలు



- తిరుమలలో వసతి గదుల కోసం టీటీడీ కొత్త విధానం
- సీఆర్వోలో రిజిస్ట్రేషన్, ఉప విచారణ కార్యాలయాల్లో కేటాయింపు
- డిస్ప్లే బోర్డులు, ఎస్ఎంఎస్ ద్వారా భక్తులకు సమాచారం
- గదుల కేటాయింపు, ఖాళీ చేయడంపై కఠిన నిబంధనలు
- ఆన్‌లైన్‌లోనే రుసుము చెల్లింపు తప్పనిసరి

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే సామాన్య భక్తులు వసతి గదుల కోసం ఎదుర్కొంటున్న - మిగతా 2 లో

# ఉద్ధవ్ ఠాక్రేకు భారీ షాక్ ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో విలీనం

- ఈ విలీనానికి ఆమోగం తెలిపిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- లోక్‌సభలో 13కి పెరిగిన షిండే వర్గం బలం
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే ఈ కీలక పరిణామం



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి సరిగ్గా రెండు రోజుల ముందు శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రేకు లోక్‌సభలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వర్గానికి చెందిన ఆరుగురు అసమ్మతి ఎంపీలు,

## రామమందిరం విరాళాల కేసు



- స్వతంత్ర దర్యాప్తునకు డిమాండ్
- ట్రస్ట్ లెక్కలు బహిర్గతం చేయాలన్న కాంగ్రెస్
- భక్తుల్లో మోసపోయామన్న భావన కలుగుతోందని వెల్లడి
- ప్రధాని మౌనం సరికాదన్న కాంగ్రెస్ అగ్రనేతలు
- నియామకాలు కేంద్రం ఆధ్వర్యంలోనే జరిగాయని వ్యాఖ్య

అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణలు రాజకీయంగా మరోసారి - మిగతా 2 లో

## జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం 12 మంది మృతి



- జమ్మూ కశ్మీర్‌లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విరిగిపడిన కొండచరియలు
- 12 మంది ప్రాణాలు కోల్పోయిన వైనం
- పూంచ్, రాజౌరీ జిల్లాల్లో తీవ్ర ఆస్తి నష్టం
- నిరసన రద్దు చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీఎం
- ఇంకా పలువురి ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు

జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలు పూంచ్, రాజౌరీలలో ఆదివారం కురిసిన- మిగతా 2 లో

## తెలంగాణ బీజేపీలో కీలక పరిణామం

కలిసిపోయిన ఈటల, బండి



- బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య సయోధ్య
- కలిసి పనిచేయాలని ఇరు నేతల నిర్ణయం
- అధిష్టానం ఆదేశాలతో రంగంలోకి దిగిన అభయ్ పాటిల్
- వ్యక్తిగత విభేదాలు లేవని స్పష్టం చేసిన నేతలు
- రానున్న ఎన్నికలే లక్ష్యంగా ఐక్యంగా ముందుకెళ్లాలని తీర్మానం

తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. - మిగతా 2 లో

## హైదరాబాద్ జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం

ట్రైనీ ఐపీఎస్ పై కేసు




- హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో దారుణ ఘటన
- మహిళా ఐపీఎస్ ట్రైనీపై లైంగిక వేధింపులకు పాల్పడిన సహోద్యోగి
- ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- కత్తితో బెదిరించి, అభ్యంతరకర వీడియోలు తీశాడని బాధితురాలి ఫిర్యాదు
- బాధితురాలి భర్తకే ఆ వీడియోలను పంపినట్లు ఆరోపణలు

దేశంలోనే అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రమైన హైదరాబాద్ లోని సర్దార్ - మిగతా 2 లో

# గాంధీభవన్‌కు రావొద్దు నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

- ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు
- ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన
- గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- ఉత్తమ 100 బీఎల్ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ



ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు - మిగతా 2 లో

## నిన్న జాతీయ సినీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి – ప్రకటన విడుదల చేశారు. విజేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణుల అసాధారణ ప్రతిభ మన సినిమాకు గొప్ప గర్వకారణంగా నిలిచిందని చంద్రబాబు కొనియాడారు. "కళ, సంస్కృతి, సినిమా మన అస్తిత్వానికి, వారసత్వానికి బలమైన మూలస్తంభాలు. తెలుగు సినిమా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తరతరాలకు స్ఫూర్తినివ్వాలి" అని ఆయన తన పోస్టులో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవార్డులు గెలుచుకున్న వారందరూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన పోస్ట్‌లో ప్రముఖ నటులు మమ్ముట్టి, యామీ గౌతమ్, కార్తీక్ ఆర్యన్, నిహారిక కొణిదెల, దర్శకుడు సుకుమార్‌లను ట్యాగ్ చేయడం విశేషం. దీంతో పాటు 'పుష్ప 2', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' వంటి ప్రతిష్ఠాత్మక చిత్రాల హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

## తెలంగాణ బీజేపీలో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి – కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న విభేదాలకు తెరపడింది. రాబోయే ఎన్నికలే లక్ష్యంగా ఇరువురు నేతలు కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ నివాసంలో శనివారం జరిగిన ఈ సయోధ్య భేటీకి రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ మధ్యవర్తిత్వం వహించారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఐక్యంగా కృషి చేయాలని అధిష్ఠానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అభయ్ పాటిల్ ఇరువురు నేతలకు వివరించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా చిన్న చిన్న భేదాభిప్రాయాలను పక్కనపెట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని, తనకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషం లేదని స్పష్టం చేశారు. బండి సంజయ్ కూడా అదే రీతిలో స్పందిస్తూ.. తనకు ఎవరిపైనా కోపం లేదని, పార్టీ క్రమశిక్షణకు తాను పూర్తిగా కట్టుబడి ఉంటానని తెలిపారు. తన వైపు నుంచి ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం ఇరువురు నేతలు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని ఫొటోలకు పోజులిచ్చారు. దీంతో వారి మధ్య సయోధ్య కుదిరినట్లు స్పష్టమైంది. గత కొంతకాలంగా వేర్వేరు బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఈ ఇద్దరు అగ్ర నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు పార్టీపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ప్రచారం జరిగింది. తాజా పరిణామంతో ఆ వార్తలకు తెరపడినట్లయింది. అయితే, వారి మధ్య ఎటువంటి విభేదాలు లేవని, జమిలి ఎన్నికలు, మహిళా రిజర్వేషన్లు వంటి కీలక అంశాలపై మాత్రమే చర్చించామని ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

## హైదరాబాద్ జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం

మొదటిపేజీ తరువాయి – వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (ఎన్‌పీఏ)లో ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న తీవ్ర ఆరోపణలపై ఉదయ్ కృష్ణారెడ్డి అనే ట్రైనీ ఐపీఎస్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే, అకాడమీలో శిక్షణ పొందుతున్న ఒక ఐపీఎస్ ప్రొబేషనర్, తన సహోద్యోగి అయిన ఉదయ్ కృష్ణారెడ్డి తనను కొంతకాలంగా వేధిస్తున్నాడని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు తనకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో పాటు, మానసికంగా వేధిస్తూ, దుర్భాషలాడుతున్నాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో జూలై 9న నిందితుడు తనను బలవంతంగా ఒక గదిలోకి లాక్కెళ్లాడని, జుట్టు పట్టుకుని మెడపై కత్తి పెట్టి బెదిరించాడని బాధితురాలు ఆరోపించారు. అంతేకాకుండా, ఆమె ప్రైవేట్ వీడియోలను బలవంతంగా చిత్రీకరించి, ఆమె మొబైల్ ఫోన్ లాక్కుని, ఆ వీడియోలను ఆమె భర్త వాట్సాప్‌కు పంపాడని ఫిర్యాదులో వివరించారు. బాధితురాలి ఫిర్యాదు స్వీకరించిన అత్తాపూర్ పోలీసులు, నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్)లోని సెక్షన్లు 74, 75, 77, 315(2)తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 66(ఇ) కింద కేసు నమోదు చేశారు.

## జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం.. 12 మంది మృతి

మొదటిపేజీ తరువాయి – కుండపోత వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో మొత్తం 12 మంది మరణించారు. ఇంకా పలువురి ఆచూకీ తెలియరాలేదు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వందలాది ఇళ్లు, పాఠశాలలు ధ్వంసమవగా, భారీగా ఆస్తి నష్టం సంభవించింది. అధికారుల వివరాల ప్రకారం, పూంచ్ జిల్లాలో 9 మంది మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. రాజౌరీ జిల్లాలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గల్లంతయ్యారు, ఒకరు గాయపడ్డారు. గల్లంతైన వారి కోసం ఆర్మీ, పోలీసులు, స్థానిక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్‌లో నష్టం తీవ్రంగా ఉంది. ఈ రెండు జిల్లాల్లో కలిపి 130కి పైగా ఇళ్లు, 18 పాఠశాలలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ పూర్తిగా స్తంభించిపోయింది. వందలాది ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సుమారు 127 కనాల్స్ విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. విషయం తెలియగానే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో తలపెట్టిన తన నిరసన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హుటాహుటిన జమ్మూకు చేరుకున్నారు. ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయక చర్యలను సమీక్షించారు. బాధితుల ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఇతర రాజకీయ నేతలు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

## రామమందిరం విరాళాల కేసు



మొదటిపేజీ తరువాయి – దుమారం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంయుక్తంగా లేఖ రాశారు. భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి కానుకల వినియోగంపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో రూ.వేల కోట్ల విరాళాల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయని లేఖలో పేర్కొన్నారు. భక్తులు విశ్వాసంతో సమర్పించిన కానుకలపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన వల్ల లక్షలాది మంది భక్తులు మోసపోయిన భావనలో ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ట్రస్ట్ ఏర్పాటును పార్లమెంట్‌లో ప్రధానమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ట్రస్ట్ సభ్యుల నియామకాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగాయని పేర్కొన్నారు. ట్రస్ట్‌లోని పలువురు సభ్యులకు ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్‌తో సంబంధాలు ఉన్నాయని లేఖలో ఆరోపించారు. మాజీ ప్రధాన కార్యదర్శి కూడా ప్రధానమంత్రికి సన్నిహితుడేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మౌనం సరికాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై పూర్తిస్థాయి స్వతంత్ర విచారణకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నగదు, బంగారం, వెండి సహా భక్తులు సమర్పించిన అన్ని కానుకల లెక్కలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. పదవులు, పలుకుబడి చూడకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విరాళాల లెక్కల్లో అక్రమాలు జరిగి సుమారు రూ.7 కోట్ల విలువైన నగదు, నగలు దారి మళ్లినట్లు సమాచారమొచ్చిన తర్వాత ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ట్రస్ట్ ఖాతాల పరిశీలనతో పాటు నగదు లెక్కింపు కేంద్రాల పనితీరును కూడా ఆ బృందం పరిశీలిస్తోంది. ఈ కేసు పురోగతిపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. ఇప్పటివరకు ఆలయ సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు, ట్రస్ట్‌కు అనుబంధంగా పనిచేసే వ్యక్తులు కలిపి ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. నగదు లెక్కింపు సమయంలో భద్రతా లోపాలు, అనధికార ప్రవేశం జరిగినట్లు దర్యాప్తులో గుర్తించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నగదు లెక్కింపు కేంద్రాల్లో బయోమెట్రిక్ నమోదు, తప్పనిసరి తనిఖీలు, పోలీసు పర్యవేక్షణ వంటి అదనపు భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.

# రామాయపట్నం పోర్టుపై జగన్ ట్వీట్

మొదటిపేజీ తరువాయి – జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన రామాయపట్నం పోర్టును టీడీపీ పెద్దల జేబులు నింపేందుకు ఓ భారీ స్కామ్‌గా మార్చారని, రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించేందుకు సిద్ధమయ్యారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేస్తూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు.

**మా హయాంలో పురోగతి... ఇప్పుడు ప్రైవేటుపరం**

నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పోర్టులే కీలకమని భావించిన తమ ప్రభుత్వం, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని జగన్ గుర్తుచేశారు. ఈ మూడు పోర్టులకు సంబంధించి భూసేకరణ, అన్ని రకాల చట్టబద్ధమైన అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణ వంటి అత్యంత క్లిష్టమైన పనులన్నీ తమ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన వివరించారు. ప్రాజెక్టుల పూర్తి కోసం ఈపీసీ కాంట్రాక్టులను కూడా ఖరారు చేసి, 2024 జూన్ నాటికి నిర్మాణ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించామని తెలిపారు. ఇంత కష్టపడి ఒక రూపు తీసుకొచ్చిన పోర్టును ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

**పోర్టుతో ముడిపడిన భారీ ప్రాజెక్టులు**

రామాయపట్నం పోర్టు వల్ల రాష్ట్రానికి అపారమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూరనున్నాయని జగన్ తన పోస్టులో ప్రస్తావించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) సుమారు రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ పూర్తిగా రామాయపట్నం పోర్టుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. ముడి చమురు దిగుమతికి ఈ పోర్టు కీలకం కానుందన్నారు. అలాగే, ఇండోసోల్ సోలార్ సంస్థ ఏర్పాటు చేయనున్న గిగా స్కేల్ తయారీ ప్లాంటుకు కూడా ఈ పోర్టే ఆధారం అని తెలిపారు. ముడిసరుకుల దిగుమతికి, తయారైన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతికి ఈ డీప్ వాటర్ పోర్టు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వీటితో పాటు, వైఎస్సార్ కడప జిల్లాలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నిర్మిస్తున్న ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి ఇనుము, కోకింగ్ కోల్ వంటివి దిగుమతి చేసుకోవడానికి రామాయపట్నం పోర్టులో ఆ సంస్థ రెండు బెర్తులను అభివృద్ధి చేస్తోందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రానికి పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తాయని జగన్ వివరించారు.

**రూ.3,500 కోట్ల నష్టానికి అమ్మకం**

ఇన్ని ఆర్థిక ప్రయోజనాలున్న రామాయపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ఓ భారీ స్కామ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తోందని జగన్ తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ పోర్టును, కేవలం రూ.1,500 కోట్ల ముందస్తు చెల్లింపులకే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తోందని ఆయన విమర్శించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం వాటిల్లుతుందని, మిగిలిన రూ.3,500 కోట్లకు పైగా అప్పుల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించడమే ఈ కుట్ర వెనుక ఉన్న అసలు లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు.

# తిరుమలలో గదుల కేటాయింపు ఇక సులభతరం

ఇబ్బందులకు టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానమ్స్) స్వస్తి పలికింది. గదుల కోసం కేంద్రీయ విచారణ కార్యాలయం (సీఆర్వో) వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకుండా, సులభతరమైన, ఆధునిక సాంకేతికతతో కూడిన నూతన విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఈ విధానం ద్వారా ఉప విచారణ కార్యాలయాల ద్వారా భక్తులకు వేగంగా గదులను కేటాయిస్తూ వారి సమయాన్ని, శ్రమను ఆదా చేస్తోంది.

**రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా..**

వసతి గది కావాలనుకునే భక్తులు ముందుగా తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి గదులు అందుబాటులో ఉన్నంత వరకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. క్యూలైన్‌లో తమ వంతు వచ్చిన తర్వాత, భక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా దాని జిరాక్స్ కాపీతో పాటు, ఫోన్ నంబర్‌ను అక్కడి కౌంటర్‌లో అందించాలి. అనంతరం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా వారి వివరాలను నమోదు చేసుకుంటారు. ఈ సమయంలో భక్తులు తమకు కావాల్సిన గది కేటగిరీని ఎంచుకోవచ్చు.

**కేటగిరీ:** రూ.50, రూ.100 అద్దె గల గదులు ఉంటాయి. దీ కేటగిరీ: రూ.1000 అద్దె గల గదులు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రక్రియ పూర్తి కాగానే, రిజిస్ట్రేషన్ విజయవంతమైనట్లు నిర్ధారిస్తూ భక్తులకు ఒక అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్ ఇస్తారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం టీటీడీ తాగునీరు, అల్పాహారం, మరుగుదొడ్ల వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేసింది.

**గది కేటాయింపు సమాచారం**

రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక, భక్తులు సీఆర్వో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన డిజిటల్ డిస్ ప్లే బోర్డులను గమనిస్తూ ఉండాలి. రిజిస్ట్రేషన్ క్రమ సంఖ్యల వారీగా గదులు కేటాయించబడుతున్న సమాచారం ఈ బోర్డులపై కనిపిస్తుంది. తమ రిజిస్ట్రేషన్ నంబర్ డిస్ ప్లే అయిన 15 నిమిషాల్లోపే, వారు నమోదు చేసిన ఫోన్ నంబర్‌కు గది కేటాయింపునకు సంబంధించిన పూర్తి వివరాలతో ఒక ఎస్ఎంఎస్ వస్తుంది. ఒకవేళ ఎస్ఎంఎస్ రాకపోయినా, భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సీఆర్వో వద్ద ఉన్న కియోస్క్ మెషీన్లలో తమ అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను స్కాన్ చేయడం ద్వారా గది కేటాయించిన ఉప విచారణ కార్యాలయం వివరాలు తెలుసుకోవచ్చు.

**ఉప విచారణ కార్యాలయంలో చెల్లింపు**

ఎస్ఎంఎస్ లేదా కియోస్క్ ద్వారా సమాచారం అందిన తర్వాత, భక్తులు నేరుగా తమకు గది కేటాయించిన ఉప విచారణ కార్యాలయానికి వెళ్లాలి. అక్కడ గది అద్దె రుసుమును తప్పనిసరిగా ఆన్‌లైన్ పద్ధతిలో (ఫోన్ పే, గూగుల్ పే, యూపీఐ, క్రెడిట్/డెబిట్ కార్డు) మాత్రమే చెల్లించాలి. నగదు చెల్లింపులకు అవకాశం లేదు. రుసుము చెల్లించిన వెంటనే వారికి గది తాళాలు అందజేస్తారు.

**తిరుమలలోని ప్రధాన ఉప విచారణ కార్యాలయాలు**

అంజనాద్రి నగర్ కాటేజస్ (ఎఎసీజ) శేషాద్రి నగర్ కాటేజస్ (ఎసీజ) శంఖుమిట్ట కాటేజస్ (ఎవీజ) గరుడాద్రి నగర్ కాటేజస్ (+చీజ) సుదర్శన, గోవర్ధన్, కల్యాణి సత్రాలు సప్తగిరి, రామ్ భగీచా, వరాహ స్వామి విశ్రాంతి గృహాలు కౌస్తుభం, పాంచజన్యం, నందకం విశ్రాంతి గృహాలు

**భక్తులు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు**

గది పొందడానికి భక్తుడికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ఒంటరి వ్యక్తులకు, అవివాహితులకు గదులు కేటాయించరు. ఒకసారి గది పొందిన వ్యక్తి, తిరిగి 30 రోజుల వరకు మరో గదిని పొందలేరు. కుటుంబం నుంచి ఒక వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ క్యూలో నిలబడాలి. గదులు 24 గంటల కాలానికి మాత్రమే కేటాయిస్తారు. గడువు దాటితే 200 శాతం, 48 గంటలు దాటితే 400 శాతం అదనపు రుసుము వసూలు చేస్తారు. గదిని పొందిన భక్తుడే స్వయంగా ఖాళీ చేయాలి, లేదంటే కాషన్ డిపాజిట్ తిరిగి ఇవ్వబడదు. తమకు కేటాయించిన గదిని ఇతరులకు ఇవ్వడం నిషిద్ధం. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటారు.

# గాంధీభవన్‌కు రావొద్దు.. నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

మొదటిపేజీ తరువాయి – భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, చివరి బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడాన్ని అవకాశంగా మలుచుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంపీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 3 వరకు గాంధీభవన్‌కు ఎవరూ రావొద్దని సీఎం స్పష్టం చేశారు. ఛైర్మన్ పదవులు, పార్టీ పోస్టుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగేవారికి నియామకాలు ఉండవని తేల్చిచెప్పారు. జులై 30న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు పరిశీలిస్తామని వెల్లడించారు. బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) నివేదికలపై మాత్రమే ఆధారపడొద్దని సీఎం సూచించారు. పార్టీ తరపున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నివేదికలను కూడా తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. పార్టీ బీఎల్ఏలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, క్షేత్రస్థాయిలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రానున్న పది రోజులు నాయకులంతా నియోజకవర్గాల్లోనే పర్యటించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. గాంధీభవన్ బృందం బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యుత్తమంగా పనిచేసిన 100 మంది బీఎల్ఏలకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పించడంతో పాటు ఆయనతో ఫొటో దిగే అవకాశం కూడా ఇస్తామని ప్రకటించారు.

# ఎంఓయూను అమెరికానే ఉల్లంఘించిందన్న ఇరాన్

మొదటిపేజీ తరువాయి – ఇరాన్ ప్రజలకు విడుదల చేసిన సందేశంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. జూన్ 18న ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య కుదిరిన ఎంఓయూను అమెరికా పదేపదే ఉల్లంఘిస్తోందని విమర్శించారు. ఈ చర్యతో అమెరికా అసలు స్వరూపం మరోసారి బయటపడిందని, ఒప్పందాలను ఉల్లంఘించడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని కొనసాగిస్తూ ఇరాన్‌పై మరింత ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తే మరచిపోలేని గుణపాఠం నేర్పుతామని ఖమేనీ హెచ్చరించారు. రెసిస్టెన్స్ ఫోర్సెస్‌తో కలిసి తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ ఎంఓయూ ప్రకారం 60 రోజుల్లో తుది ఒప్పందంపై ఇరు దేశాలు చర్చలు జరపాల్సి ఉంది. అయితే ఇటీవల ఇరాన్‌పై అమెరికా వరుసగా దాడులు చేయగా, ప్రతిగా ఇరాన్ కూడా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. అమెరికా ఇప్పటికే ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించినందున తాము కూడా ఎంఓయూ కింద ఉన్న నియమాల అమలును నిలిపివేసినట్లు ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది తెలిపారు. ప్రస్తుతం తమ ప్రాధాన్యం దేశ రక్షణేనని, చర్చల గురించి ఎలాంటి ప్రక్రియ కొనసాగడం లేదని ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

# న్యూయార్క్‌లో అడుగుపెడితే నెతన్యాహు అరెస్ట్?

మొదటిపేజీ తరువాయి – న్యూయార్క్ నగర మేయర్ జోహ్రాన్ మామ్దానీ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. శనివారం 'ది న్యూయార్క్ టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మేయర్ మాట్లాడుతూ.. నెతన్యాహును ఒక యుద్ధ నేరస్థుడిగా అభివర్ణించారు. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ఆయనపై మోపిన ఆరోపణల నేపథ్యంలో, ఆయన ది హేగ్‌లోని జైలుకు వెళ్లాల్సిన వ్యక్తి అని స్పష్టం చేశారు. తన ఎన్నికల ప్రచారంలోనే నెతన్యాహును అరెస్ట్ చేస్తానని మామ్దానీ హామీ ఇచ్చారు. అయితే, ఒక విదేశీ దేశాధినేతను అరెస్ట్ చేసే అధికారం నగర మేయర్‌కు ఉందా లేదా అనే అంశంపై తాము ప్రస్తుతం నగర న్యాయ సలహాదారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. "న్యూయార్క్ నగర చట్టాలు నాకు ఏ మేరకు అనుమతి ఇస్తే.. ఆ మేరకు చర్యలు తీసుకోవడానికి నేను వెనుకాడను" అని మామ్దానీ తేల్చి చెప్పారు. గత కొన్నేళ్లుగా నెతన్యాహు తీసుకున్న నిర్ణయాల వల్లే ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మేయర్ మామ్దానీ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ శ్రేణులు తీవ్రంగా స్పందించాయి. ఐరాసలో ఇజ్రాయెల్ రాయబారి డానీ డానన్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కౌంటర్ ఇస్తూ.. "న్యూయార్క్ నగరంలో పెరుగుతున్న యూదు వ్యతిరేకతను (యాంటీ సెమిటిజం) అరికట్టడం చేతకాని మేయర్, కేవలం హెడ్‌లైన్స్‌లో నిలవడం కోసమే ఇజ్రాయెల్‌పై దాడి చేస్తున్నారు. మీ బెదిరింపుల వల్ల ఏమీ మారదు. ప్రధాని నెతన్యాహు సగర్వంగా న్యూయార్క్ వస్తారు, ఐరాసలో ఇజ్రాయెల్ తరఫున గళం విప్పుతారు. ఈ కేసులో ఎవరినైనా అరెస్ట్ చేయాల్సి వస్తే, అది మొదట మేయర్ జోహ్రాన్ మామ్దానీనే" అని మండిపడ్డారు. కాగా, ఒక రేడియో షోలో నెతన్యాహు మాట్లాడుతూ.. మేయర్ మామ్దానీ హమాస్ ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్నారని, ఆయన మనసులో అమెరికాపై తీవ్ర ద్వేషం దాగి ఉందని ఆరోపించారు.



## ఉద్ధవ్ ఠాక్రేకు భారీ షాక్ ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో విలీనం

మొదటిపేజీ తరువాయి – ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో విలీనం కావడానికి స్పీకర్ ఓం బిర్లా శనివారం అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ఠాక్రే వర్గానికి రాజకీయంగా తీవ్ర నష్టం చేకూర్చింది. ఈ పరిణామంతో లోక్‌సభలో ఏక్‌నాథ్ షిండే వర్గం బలం 7 నుంచి 13కి పెరిగింది. అదే సమయంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గం బలం కేవలం ముగ్గురు ఎంపీలకే పరిమితమైంది. దీనివల్ల సభలో అధికార ఎన్డీఏ కూటమి బలం 319కి చేరింది. జూలై 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గత జూన్ నెలలో శివసేన (యూబీటీ)కు చెందిన తొమ్మిది మంది ఎంపీలలో ఆరుగురు తిరుగుబాటు చేసిన విషయం తెలిసిందే. పార్టీ మౌలిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు షిండే వర్గంలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే తమను షిండే వర్గంలో విలీనం చేయాలని కోరుతూ స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. మరోవైపు, పార్టీ ఫిరాయించిన ఆరుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ ఠాక్రే స్పీకర్‌ను కోరారు. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ (9 మందిలో 6 మంది) తమకు ఉందని రెబల్ ఎంపీలు వాదించారు. తాజాగా లోక్‌సభ టేబుల్ ఆఫీస్ జారీ చేసిన సర్క్యులర్‌లో, ఆరుగురు ఎంపీల విలీనాన్ని స్పీకర్ గుర్తించినట్లు అధికారికంగా వెల్లడించారు.

అఖండ భూమి

సోమవారం 20-07-2026

# మాజీ మంత్రి, టిటిడి మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజుతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మర్యాదపూర్వక భేటీ





**కాకినాడ జిల్లాజగ్గంపేట జులై 19 :** అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు ఆదివారం జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే నెహ్రూ క్యాంప్ కార్యాలయానికి కుటుంబ సమేతంగా విచ్చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వారిని ఘనంగా స్వాగతించి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కొన్ని విషయాలు చర్చించుకున్నార. టిటిడి పర్చేజింగ్ కమిటీ చైర్మన్, బోర్డు సభ్యుడిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేపడుతున్న పారదర్శక పాలన, భక్తుల సౌకర్యాల మెరుగుదల, టిటిడి నిధుల సద్వినియోగంపై కనుమూరి బాపిరాజు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ భేటీలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు, తిరుమల రాజు మురళి రాజు, కృష్ణంరాజు, నలమాటి ఆనంద్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన అనపర్తి టిడిపి ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్ రెడ్డి



**కాకినాడ జిల్లాజగ్గంపేట, జులై 19:** అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్ అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి అనపర్తి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. రావులమ్మ నగర్‌లోని క్యాంప్ ఆఫీస్‌లో జ్యోతుల నెహ్రూను కలిసిన మనోజ్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నెహ్రూ "యువ నాయకత్వం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. మనోజ్ రెడ్డి కష్టపడి పని చేసి అనపర్తిలో టిడిపిని మరింత బలోపేతం చేస్తారని నమ్మకం ఉంది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలి" అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ "పార్టీ ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తాను. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండా. సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంలో పార్టీని బలోపేతం చేస్తాను" అని తెలిపారు.

# రైతులు అభిప్రాయం మేరకే ఆగస్టు రెండో వారంలో తాండవ నీరు విడుదల

తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ



**అఖండ భూమి న్యూస్. నాతవరం. జూలై 18:** తాండవ ప్రాజెక్టు నుండి రైతులు అభిప్రాయం మేరకే ఆగస్టు రెండో వారంలో సాగు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలిపారు శనివారం తాండవ ప్రాజెక్టు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ నల్లగొండ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో శనివారం తాండవ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ సభ్యులు రైతులు తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టులో 375 అడుగులు నీటిమట్టం ఉందని ఈ పరిస్థితుల్లో నీటిని విడుదల చేస్తే 70 రోజుల పాటు సాగునీరు అందుబాటులో ఉంటుందని ఆగస్టు 10 నుండి 18 మధ్య నీటిని విడుదల చేయాలని రైతులు కోరినట్లు ఈ విషయమని గౌరవ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి తుది నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ డి. ఈ. అనురాధ తాండవ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగు బాబు డిసి మెంబర్లు పారుపల్లి దాసు మాజీ తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ పారుపల్లి కొండబాబు తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ గన్నవరం కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు ఏ ఈలు శ్యామ్ కుమార్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ సభ్యులు రైతులు ప్రాజెక్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎర్ర గొండమ్మ డ్వాక్రా గ్రూప్ సభ్యులకు సన్మానం



**కొయ్యూరు అల్లూరి జిల్లా జులై 19 అఖండ భూమి:** డ్వాక్రా పథకం ఏర్పడిననాటి నుండి శ్రీశ్రీశ్రీ ఎర్ర గొండమ్మ గ్రూప్ సభ్యులుగా బషీరాఘని, నడిగట్ల అచ్చియమ్మ , వేమల సోమాలమ్మ ఉండి 60 సంవత్సరాలకు పైబడి ఉండడంతో గ్రూపు నుండి తొలగించినందున మిగిలిన గ్రూప్ సభ్యులు ఆదివారం ఘనంగా సత్కరించారు. మండలంలో నడింపాలెం గ్రామానికి చెందిన ఎర్ర కొండమ్మ గ్రూప్ సభ్యులు చంద్రబాబు నాయుడు డ్వాక్రా పథకం ఏర్పాటు చేసినప్పటి నుండి పై సభ్యులు డ్వాక్రా గ్రూపులో ఉన్నారని వివో గాన్ రామయమ్మ, ప్రెసిడెంట్ సుమ్మర్ల రమణమ్మ కార్యదర్శి, పల్లావరలక్ష్మి తెలిపారు. నేటి నుండి గ్రూపు నుంచి వారిని తొలగించడంతో మిగిలిన సభ్యులందరూ ముగ్గురుని గౌరవప్రదంగా దుస్సాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పందల సూర్యకాంతం, లక్ష్మి, గాం రాజేశ్వరి, పాలపర్తి దేవి, వేమల వరలక్ష్మి, పందల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నర్సీపట్నంలో ఘనంగా వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభోత్సవం




నర్సీపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. దశాబ్దాల డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం: చింతకాయల పద్మావతి నర్సీపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 నిధులతో లింగాపురం బ్రిడ్జి డంపింగ్ యార్డ్ వద్ద రూ.305 లక్షల వ్యయంతో నిర్మించిన తడి, పొడి వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడివాడ నుంచి వర్చువల్ విధానంలో దీనిని ప్రారంభించగా, స్థానికంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, శాసనసభ స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది ఈ సందర్భంగా చింతకాయల పద్మావతి మాట్లాడుతూ, నర్సీపట్నం మున్సిపాలిటీని గ్రేడ్-1గా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 28 వార్డులు డంపింగ్ యార్డులుగా మారాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆమె, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే స్పీకర్ అయ్యన్నపాత్రుడి చొరవతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. జిందాల్ కంపెనీకి చెత్త ప్రాసెసింగ్ బాధ్యతలు అప్పగించామని, వీఎంఆర్డీఏ నుంచి రూ.4 కోట్ల 11 లక్షలు, స్వచ్ఛ ఆంధ్ర నుంచి రూ.3 కోట్ల 5 లక్షల నిధులు మంజూరు చేయించామని గుర్తు చేశారు. గత రెండేళ్లలో మౌలిక సదుపాయాల కోసం రూ.32 కోట్లు వెచ్చించామని, చెత్త సేకరణకు వాహనాలు, పుష్ కార్టులు సమకూర్చామని ఆమె వివరించారు. డంపింగ్ యార్డ్ వద్ద రిటైనింగ్ వాల్ లేకపోవడం వల్ల వర్షాకాలంలో ఉత్తర్వాహిని నది కలుషితం అవుతోందని, వెంటనే వాల్ నిర్మించాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు చింతకాయల రాజేష్ ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విజయకృష్ణన్, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నర్సీపట్నం గ్రేడ్-1 అయినందుకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆమె, ప్రజలంతా తడి, పొడి చెత్తను విభజించి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని, పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఆర్డీవో వి.వి. రమణ, తహశీల్దార్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుపై ఆందోళన.. కోట గురుకులం నుంచి విద్యార్థుల తరలింపు






**నెల్లూరుజిల్లా కోట మండలం కోట జులై -19(అఖండ భూమి ):** దశాబ్దాల చరిత్ర, రాష్ట్ర రాజకీయాలను శాసించిన ఉద్దండులుజన్మించిన గూడూరు నియోజకవర్గంలోని కోట మండలం క్రమ క్రమ తన రాజకీయ ప్రాబల్యాన్ని న్ని, ఉనికిని కోల్పోతుంది. నియోజకవర్గంలో పవర్ సెంటర్ టూ గా ఉన్న కోట మండలం జీరో కు పడిపోయింది. ఇటీవల కాలంలో జరిగిన పరిణామాలను పరిశీలిస్తే జిల్లాల పునర్విభజనలో భాగంగా గూడూరు నియోజకవర్గంలో వాకాడు, చిట్టమూరు మండలాలను తిరుపతిలో కలపడం, కోటను నెల్లూరులో కలపడం తో గూడూరు నియోజకవర్గ ముక్కలు చెక్కలైంది. ఈ క్రమంలో కోటా, వాకాడు మండలాల్లో ఉన్న ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కొక్కటి తరలిపోతున్నాయి. కోటకు కూత వేటు దూరంలో ఉన్న సీఐ ఆఫీస్, వాకాడు లో ఉన్న ఆర్టీసీ డిపో, కోటలోని ఐసిడిఎస్ కార్యాలయాలు కోట నుంచి దూరమయ్యాయి. ఈ మూడు కార్యాలయాలు కోట మండలం వాసులకు దూరం కావడంతో ప్రజలు పడుతున్న అవస్థలు నాయకులకి ఎరుక. ఆ క్రమంలో దశాబ్దాలుగా నిరుపేద దళిత బిడ్డలకు ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు ఉచిత విద్యను అందిస్తున్న డాక్టర్ బాలయోగి ఎస్సీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులను ఆకస్మికంగా, ఉన్నపలంగా ఆదివారం ఉదయం వెళ్లిపొమ్మనడంతో తల్లిదండ్రులు ఆదరాబాదరాగా భయాందోళనలతో గురుకులానికి చేరుకున్నారు. అప్పటికే అధికారులు ఆదేశాల మేరకు పోలీసులు గురుకులంలో తిష్ట వేశారు. ఐదు నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు తమ సమీపంలోని వాకాడు నాయుడుపేట చిల్లకూరు గురుకుల పాఠశాలలో చేరిపొమ్మని ప్రిన్సిపాల్ రిలీవింగ్ లెటర్లను తల్లిదండ్రులకు అందించారు. ఇది ప్రభుత్వ ఆదేశం అని తాను ఏమీ చేయలేనని చేతులెత్తేశాడు. అధికారులు ఆదేశాలు అర్థం కాక , తమ బిడ్డ భవిష్యత్తు ఏమైపోతుందో అన్న ఆందోళనతో, ఎవరికి చెప్పుకోవాలో దిక్కు తోచక చెమ్మగిల్లిన కళ్ళతో బిక్కుబిక్కుమంటూ తమ పిల్లల్ని తీసుకొని బయలుదేరారు. పాఠశాల తరగతులు జరుగుతున్న సమయంలో ఆకస్మికంగా తమ బిడ్డలను వేరే గురుకులానికి వెళ్లిపొమ్మనడం ఎంతవరకు సమంజసం అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కోట మండలం నుంచి సంస్థలు తరలిపోతున్న, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోరాడవలసిన ప్రతిపక్షం, కాపాడవలసిన అధికారపక్షం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నాయి. గతంలో ఉన్న స్థానిక నాయకులు మండలంలో నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వాలతో పోరాడి, పోటా పోటీగా సంస్థలను తీసుకువచ్చి నెలకొల్పితే నేటి నాయకులు కనీసం వాటిని నిలుపుకోలేని స్థితిలో ఉన్నారు. పొద్దున లేస్తే చిల్లర మల్లర రోడ్లు వేసి కోటని అభివృద్ధి చేస్తున్న మన నాయకులు ఏనాడైనా ఒక సంస్థను వారి హయాంలో కోటకు తీసుకుని రాగలిగేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొత్త వాటిని తీసుకొని రాలేకపోగా ఉన్న వాటిని నిలబెట్టుకోలేని చేతగాని స్థితిలో స్థానిక నాయకత్వం మాకు అవసరం లేదని ప్రజలు ఆక్రోషం వ్యక్తం చేస్తున్నారు.

# చేరికలను అభివృద్ధిగా చూపించడం మానాలి.. హామీలను నెరవేర్చాలి

-- వైఎస్సార్సీపీ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి



**నెల్లూరు జిల్లా కోట మండలం విద్యానగర్ జులై -19(అఖండ భూమి ):** అధికార పార్టీ ఇతర పార్టీల నుంచి నాయకులను చేర్చుకోవడాన్ని అభివృద్ధిగా ప్రచారం చేయడం మానుకుని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వైఎస్సార్సీపీ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, పార్టీల్లో చేరికలు రాజకీయ ప్రక్రియ మాత్రమేనని, వాటిని అభివృద్ధిగా చిత్రీకరించడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చింది పార్టీ మార్పులు చూడడానికి కాదని, తమకు ఇచ్చిన హామీలు అమలవుతాయని నమ్మి ఓటు వేశారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ సహా అన్ని హామీలను ప్రభుత్వం ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలు ఎదురుచూస్తున్న హామీలు ఇప్పటికీ నెరవేరకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపైనే ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. చేరికల రాజకీయాలతో ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నప్పుడే ప్రభుత్వానికి విశ్వసనీయత పెరుగుతుందని, హామీల అమలే నిజమైన అభివృద్ధికి కొలమానమని చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్ర స్థాయి నాటక పోటీల ఆహ్వాన పత్రాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు అందజేసిన ఆహ్వాన కమిటీ



**కాకినాడ జిల్లాజగ్గంపేట జులై 19:** అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్ రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆదివారం తిరుమాలి నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి నాటక పోటీల ఆహ్వాన పత్రాన్ని ఆహ్వాన కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జ్యోతుల కళాపరిషత్ ద్వారా కళారంగానికి విశేష సేవలు అందించిన జ్యోతుల నెహ్రూ ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించేందుకు వచ్చామని తెలిపారు. కళాకారులను ప్రోత్సహించేందుకు నెహ్రూ చేస్తున్న కృషి అందరికీ ఆదర్శమని కొనియాడారు.

**పోటీల వివరాలు:**

తేదీ: ఆగస్టు 2, 2026

సమయం: ఉదయం 10 గంటల నుండి

వేదిక: దంటు కళ క్షేత్రం కాకినాడ

నిర్వాహకులు: తిరుమాలి నాటక కళాపరిషత్

**పాల్గొంటున్న నాటికలు:**

1. ఎన్.వి. రంగారావు కళాప్రపంచం, కాకినాడ - "ఆచమనం"
2. శృంగార వల్లభ ఆర్ట్స్, తిరుపతి - "ఇది కదా ముగింపు"
3. హేలాపురి కల్చరల్ అసోసియేషన్, ఏలూరు - "అనగనగా ఓ రాత్రి"
4. అద్దేపల్లి - ఆరాధ్య ఆర్ట్స్, తెనాలి - "విజేతలు"
5. కృష్ణ తెలుగు థియేటర్స్, న్యూఢిల్లీ - "మరో పుత్తడి బొమ్మ"

**బహుమతులు అందజేయువారు:**

**మొదటి బహుమతి:** కోరుకొండ నూకరాజు, తిరుమాలి

**ద్వితీయ బహుమతి:** చందుహోలు రాజా, తిరుమాలి

టీ.డీ.పి. పొలిట్ బ్యూరో సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ, వసల సూరిబాబు ఆధ్వర్యంలో కీ.శే. వరుపుల రాజా స్మారక కళాప్రాంగణం పేరిట ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. కళాపోషకులు, కళాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ కోరింది.

# పేదల వైద్యానికి ముఖ్యమంత్రి భరోసా

సిఎంఆర్ఎఫ్ కింద 1.71 లక్షల ఎల్ఓసి అందజేత



**కాకినాడ జిల్లాజగ్గంపేట జులై 19:** అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్ పేదవారి ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యత అని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శనివారం గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన సానపల్లి ద్రౌపది కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ ను అందజేశారు. మొత్తం విలువ రూ. 1,71,277 : రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్స్ లో చికిత్స కోసం మంజూరు చేయించిన జ్యోతుల నెహ్రూ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు. గోకవరం మాజీ ఎంపీటీసీ చింతల రామకృష్ణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఎల్ఓసి లెటర్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పేదవారి ఆరోగ్యం కోసం పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా అండగా నిలుస్తున్నామని తెలిపారు. అవసరమైన వారెవరైనా నేరుగా తనను సంప్రదించాలని, అర్హులకు ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం పేదల ప్రాణాలకు పెద్ద పీట వేస్తుందని ఎవరూ ఆర్థిక కారణాలతో వైద్యం ఆపుకోవాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత విద్య, ఉపాధి, క్రీడలపై ఆసక్తి చూపాలి!

వారపు సంతలో గిరిజనులకు ప్రత్యేక అవగాహన

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ "బి శ్రీనివాసరావు"





**కొయ్యూరు అల్లూరి జిల్లా జులై 19 అఖండ భూమి:** సమాజంలో యువత విద్య, ఉపాధి, క్రీడలపై,ప్రత్యేక ఆసక్తి కనబరచాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం కొయ్యూరు వారపు సంతలో వివిధ మారుమూల గ్రామాల నుండి తరలివచ్చిన గిరిజనులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు భద్రత సైబర్ నేరాలు నివారణ మహిళలు బాలికలపై జరిగే నేరాలు నిరోధం గంజాయి ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. గిరిజనులకు సూచనలు చేయడమే కాకుండా ఇటీవల రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన నిజజీవిత సంఘటనలను ఉదాహరణగా వివరిస్తూ ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. దీంతో ఇక్కడ పాల్గొన్న ప్రజలందరూ ఆసక్తికే విని వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వాహనదారులు రోడ్డు భద్రతపై నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించకపోవడం, నలుగురికి సరిపడే వాహనంపై అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణించడం వంటి నిర్లక్ష్యాల వల్ల ప్రతి సంవత్సరం అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ సీట్ బెల్టు వినియోగాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలన్నారు. అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ వీడియో కాల్స్ ఓటీపీలు బ్యాంకు ఖాతాలో ఏటీఎం పిన్నులు సి వి వి వంటి రహస్య సమాచారాన్ని ఇతరులకు చెప్పరాదని హెచ్చరించారు. అలాగే పార్ట్ టైం జాబ్ ఆన్లైన్ పెట్టుబడులు లాటరీ కేవైసీ అప్డేట్ డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల గురించి వివరిస్తూ మోసపోయిన బాధితులు ఎదుర్కొన్న ఇబ్బందులను వివరించారు ఎవరైనా సైబర్ నేరాలకు మోసానికి గురి అయితే 19 30 హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే మహిళల పట్ల అసభ్య ప్రవర్తన వేధింపులు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న బ్లాక్మెయిల్ నకిలీ సోషల్ మీడియా ఖాతాలు ఫోటోలు మార్పులు చేసి బెదిరించడం వంటి నేరాలు గురించి వివరించారు కుటుంబ సభ్యులు తమ పిల్లలతో తరచూ మాట్లాడాలని వారి సమస్యలను తెలుసుకోవాలని ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వివిధ సేవలు హెల్ప్ లైన్ నెంబర్లు గురించి కూడా తెలియజేశారు గంజాయి ఇతర మాదక ద్రవ్యాల పై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం విద్య ఉపాధి కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటుందని తెలియజేశారు ఒక చిన్న అలవాటు జీవితాన్ని ఎలా నాశనం చేస్తుందో వాస్తవ కేసులను ఉదాహరణంగా వివరిస్తూ గంజాయి అక్రమ రవాణా నిల్వ విక్రయం వినియోగం చర్చరీత్యా నేరమని తెలిపారు ముఖ్యంగా యువత చెడు స్నేహాలకు దూరంగా ఉండి ఉపాధి విద్య క్రీడలు వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి సాధించాలని తెలియజేశారు గ్రామాల్లో ఏమైనా అనుమానాస్పద వ్యక్తులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అటువంటి వారి పేర్లు గోపియంగా ఉంచబడతాయన్నారు. ముఖ్యంగా ప్రజల సహకారంతోనే నేరాలు నియంత్రణ సాధ్యమవుతుందని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఏపీఎస్పీ సిబ్బంది మారుమూల గ్రామాల నుంచి తరలివచ్చిన గిరిజనులు పాల్గొన్నారు

# జులై 24న రాష్ట్ర ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ అమలు చేయవలసిందే!

తప్పుడు కేసులకు భయపడేది లేదు!

ప్రభుత్వం ఆస్తులు ధ్వంసం మా ఉద్యమ విధానం కాదు అభ్యతకర వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నాం ఆదివాసీలకు ఇచ్చిన హామీని, ప్రత్యామ్నాయ జీవో రూపంలో జులై 24న రంపచోడవరం లోఅమలుకు ఉత్తర్వులు ఇవ్వాల్సిందే. ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనరస డిమాండ్ పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయం లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో డీఎస్సీ సాధన కమిటీ నాయకులు కూడ రాధ కృష్ణ, వై కుమార్, కార్తీక్‌లి తో కలిసి పి. అప్పల నరస మాట్లాతూ అల్లూరి జిల్లా పాడేరులో జరిగిన " జూలై 17 చలో పాడేరు" మహాధర్నాలో కొందరు నేతలు చేసిన ఆవేశపూరిత వ్యాఖ్యలపై జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రకటించి, ఇప్పటికే 18 మందిపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ ఆస్తులు.. ప్రజల ఆస్తులే వాటిని ధ్వంసం చేయడం మా ఉద్యమ విధానం కాదు . అయినా, పాడేరు వస్తున్న ఆదివాసీ ప్రజలను ఉదయం నుంచి కావాలని పోలీస్లు ఇబ్బందులు కల్పించడం, కొత్త పోలీస్ అవుట్‌పోస్టులు పెట్టి తనిఖీలు చేసి జూలై 17 మహాధర్నాకు రాకుండా అడ్డుకోవడం దారుణం. జూలై 11 న మహా ధర్నాకు,నిరసనకు అనుమతి కోరి దరఖాస్తు చేశాం. మైక్ పర్మిషన్ కోసం చలన కూడా తీసాం. చివరి నిమిషం



వరకు అనుమతి ఇస్తామని చెప్పడంతో వేలాది మంది ఆదివాసీ ప్రజలు శాంతియుతంగా పాల్గొన్నారు. అయినా ప్రభుత్వం ఉద్యమ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి, రోడ్లు బ్లాక్ చేశారని, అనుమతి లేదని, పోలీసు విధులకు అడ్డంకి కలిగించారని కేసులు పెట్టింది. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. బాక్సైట్, హైడ్రో ప్రాజెక్టుల్లో అక్రమ సర్వేలు చేసిన వారిపై,1/70 చట్టం ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయడానికి శ్రద లేని ప్రభుత్వం...ఆదివాసీ ఉద్యమానికి మద్దతు ఇచ్చే ఆదివాసీ ఉద్యోగులను బెదిరించడం, చర్యలు తీసుకుంటామని, మెమోలు ఇస్తామని బెదిరింపులు చేయడం వంటి అణచివేత చర్యలను ప్రస్థావిస్తూ,ప్రభుత్వం నిర్భంధం నేపథ్యంలో జూలై 17పాడేరు ధర్నాలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని బద్దలు కొడతామని నా ఉపన్యాసంలో వాడిన పదానికి నేను విచారం వ్యక్తం చేస్తున్నానని స్పష్టం చేశారు. మా ఉద్యమాల చరిత్రలో ఏనాడూ ఇటువంటి సందర్భం రాలేదు. బహిరంగ వ్యాఖ్యలపై తక్షణం కేసులు పెట్టడంలో చూపుతున్న ఉత్సాహం, రాజ్యాంగపరమైన హక్కులు అమలు చేయడంలో మాత్రం చూపుతున్న నిర్లక్ష్యం సరికాదు. సమస్యల మూలాలను పరిష్కరించకుండా కేవలం అణచివేత చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని ఆదివాసీ ఉద్యమంలో డ్రోన్ ఉపయోగించడం తప్పని చెప్పి సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లను పోలీసులు వేధించడాని తీవ్రంగా ఖండిస్తున్నాం. కానీ అరకు ఉత్సవం, మొదకొండమ్మ ఉత్సవం, యోగా దినోత్సవం వంటి ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం కోసం ఆదివాసీ కంటెంట్ క్రియేటర్లను ఉచితంగా వెట్టిచాకిరీ చేయించుకున్నారు. నాడు లేని అనుమతి నేడు ఆదివాసీ లాకు మద్దతుగా డ్రోన్ వినియించడని నేరమాని, అనుమతి లేదండం అనడం అన్యాయం. 1/70 చట్టం పరి రక్షణ కు సుప్రీం కోర్ట్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కౌంటర్ అఫిడవిట్ దాఖాలు చేయాలి 1/70 చట్టాన్ని రద్దు చేయాలనీ 1672 నాన్ ట్రైబల్ సుప్రీం కోర్ట్ లో 2023లో పిటిషన్ దాఖాలు చేశారు. నాటి నుండి నేటి వరకు కూడ కనీసం గత ప్రభుత్వం గాని నేటి ప్రభుత్వం కానీ కౌంటర్ అఫిడవిట్ దాఖాలు చేయక పోవడం తోనే ఆదివాసీ హక్కులు, చట్టాలు పరిరక్షణ కు ఎంత చిత్తశుద్ధి తో పని చేస్తున్నారో తెలుస్తుంది. ఇప్పటిదాకా ఐటీ డీఏ ద్వారా ఎల్ టి ఆర్ కేసు కూడ నమోదు కూడ చేయడం లేదు.మరో పక్క కార్పొరేట్ కంపెనీ లు అటవీ సహజ వనరులు దోపిడీ కి ప్రయత్నాలు చేస్తున్నారు.ఇటువంటి నేపథ్యంలో ఆదివాసీ ప్రజలకు తీవ్ర ప్రమాదం ఉన్న పరిస్థితి లో 1/70 చట్టం రక్షణ ప్రధమ కర్తవ్యం మని అన్నారు. ప్రభుత్వం పిటిషన్ దాఖాలు చేయడం తన బాధ్యతని అన్నారు. ప్రభుత్వం దాఖాలు చేయకపోతే ఆదివాసీ సమాజం నుండి పిటిషన్ దాఖాలు చేస్తాం. ప్రభుత్వం తన రాజ్యాంగ బాధ్యతలను తక్షణం నిర్వర్తించి, ఆదివాసీ ప్రజల న్యాయమైన డిమాండ్లో రిజర్వేషన్,భూమి హక్కులు, అటవీ హక్కులు, స్వయం పాలనా హక్కులు సత్వరం మరియు సమూలంగా పరిష్కరించాలి. అణచివేత, బెదిరింపులు, తప్పుడు కేసులు మాని సమస్యల మూలాన్ని పరిష్కరించాలి. ప్రభుత్వం రాజ్యాంగ బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నాం . లేనట్లయితే రాజ్యాంగపరమైన మార్గాల్లో అన్ని చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# గోకవరంలో డిగ్రీ కాలేజీని ఏర్పాటు



**గోకవరం అఖండ భూమి న్యూస్ జూలై 19:** గోకవరం మండలంలో వివిధ గ్రామాల ప్రజలు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నటువంటి డిగ్రీ కాలేజీ నిర్మాణాన్ని చేపట్టాలని వారి చిరకాలవాంఛను ఎన్డీఏ కూటమి జగ్గంపేట నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారికి వినతి పత్రం ద్వారా తెలియజేసిన గోకవరం మండలం బిజెపి నాయకులు ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టమంగరాజు మండల అధ్యక్షుడులిఇనకోటి బాపన్నదొరమాట్లాడుతూ గోకవరం మండలంలో పోలవరం ప్రాజెక్టు పునరావాస గ్రామాలు 30కి పైగా గోకవరం మండలం లో నివాసం ఉంటున్న సందర్భంగా గోకవరంలో జన సాంద్రత పెరగడం యువత ఎక్కువగా గోకవరం మండలంలో ఉండడం ఈ ప్రాంతంలో ఎక్కువగా వెనకబడిన వర్గాల వారు గిరిజన గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉండడం వలన వారు దూర ప్రాంతాలకు వెళ్లి చదవడానికి హాస్టల్స్ ఫీజులు భరించడానికి ఆర్థికంగా వెనకబడినటువంటి కారణం చేతడిగ్రీ కాలేజీ మన మండలంలో లేకపోవడం వల్ల తీవ్ర అసహనానికి గురవుతున్నారని దూరం ప్రాంతాలకు వెళ్లలేక చాలామంది యువత చదువును ఇంటర్ తోనే ఆపేసి పరిస్థితి నెలకొందని, ఇలాంటి పరిస్థితుల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని యువతరానికి మన మండలంలోని డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడం వలన విద్యార్థిని విద్యార్థులు ఎక్కువగా చదువుపై దృష్టి సారించడం వలన దేశ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి మండల అభివృద్ధి కూడా జరుగుతుందని కావున ఈ యొక్క సమస్యను తమ పరిగణలోకి తీసుకుని మండలానికి డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని గౌరవ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కోన వెంకట సురేష్ మండల పూర్వ అధ్యక్షులు ముక్క శ్రీను బిజెపి నాయకులు తామర్ల రాంబాబు మండల కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

భారత్ మాతాకు జై

# పంటలు బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి "శివరాం ప్రసాద్"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జులై 19 అఖండ భూమి:** వ్యవసాయ రైతాంగం పంటలు బీమాను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 2026- 27 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా ను ప్రకటించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎం ఎఫ్ బి వై) క్రింద వరి పంట భీమా నమోదుకు ఆగస్టు 15 చివరి తేదీ కావున రైతులు చెల్లించాల్సిన ప్రేమ ఎకరానికి రూ 646. 15 గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మొక్కజొన్న పంటకు రూ 501.01, రాగి పంటకు రూ 2 58.10, పసుపు పంటకురూ 1336.03, ప్రీమియం కాక వీటిని జూలై 31 లోపు నమోదు చేయించుకోవాలని తెలిపారు. బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులు, రుణం తీసుకొని రైతులు ఇరువురు కూడా నిర్ణీత గడువు లోపు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన అనంతరం భీమా నమోదుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఉండదని ఈ విషయాన్ని రైతులందరూ గ్రహించి నిర్ణీత సమయంలోపు పంటలు భీమా నమోదు చేయించుకోవాలని శివరాం ప్రసాద్ రైతులను కోరారు

# ధార్మిక్ సేవా ఫౌండేషన్ దాతృత్వం

పాత పాడి, బాలరేవులలో మినరల్ వాటర్ ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు

రెండు ఆలయాల పునరుద్ధరణకు చొరవ





**కొయ్యూరు అల్లూరి జిల్లా జులై 19 అఖండ భూమి:** ధార్మిక సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకు సంస్థ ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపారు. అల్లూరి అనకాపల్లి పోలవరం జిల్లాల్లో పలు గ్రామాల్లో ధార్మిక్ సేవా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహణకు సంస్థ ప్రతినిధుల శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా కొయ్యూరు మండలంలో త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాలరేవుల గ్రామం తో పాటు కలుషిత త్రాగునీరు కారణంగా కిడ్నీ సంబంధ వ్యాధులకు గురవుతున్న పాతపాడి గ్రామంలో సురక్షిత త్రాగునీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఫౌండేషన్ ప్రతినిధులు చొరవ చూపారు. దీనిలో భాగంగా శని ఆదివారాల్లో ఆయా గ్రామాల్లో వనవాసి కళ్యాణ ఆశ్రమం రాష్ట్ర కమిటీ సభ్యులు డివిడి ప్రసాద్, బిజెపి అల్లూరి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గౌరీ పార్వతి, బిజెపి నేతలు డి పద్మరాజు ఎం చక్రరావు, ఏ రాజుబాబు, ఆర్ చంద్రరావు, జి దేవుడు, నాగేశ్వరరావు, టి సూరిబాబు తదితరులతో కలిసి సంస్థ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి రాట్నాల సూర్య లు పర్యటించి ఆయా గ్రామాల ప్రజలతో సమావేశం అయ్యారు. కొత్తపాడి బాలరేవుల గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రామస్తుల అంగీకారం అభ్యర్థనతో ఏర్పాటు చేసేందుకు సముకత వ్యక్తం చేశారు. అలాగే బాలరేవుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరమ్మతులు చేపట్టేందుకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తొందరలోనే వీటి పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అలాగే పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండల పరిధి గ్రామాలలోనూ, అనకాపల్లి జిల్లా గొలుగొండ పరిధి గ్రామాల్లోనూ ఫౌండేషన్ ప్రతినిధులు పర్యటించి ఆయా చోట్ల తమ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టబోయే సేవా కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పెదమాకవరం మోదకొండమ్మ, బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముందడుగు పెద్ద మాకవరం గ్రామంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న ఈ ప్రాంత వాసులు ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయాన్ని, దేవతలచే ప్రతిష్టించబడిన బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయాన్ని ధార్మిక సేవా ఫౌండేషన్ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, సూర్య సందర్శించి ఆలయాల స్థితిగతులపై ఆరా తీశారు. మోదకొండమ్మ తల్లి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు, బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయ రేకుల షెడ్డు చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేసేందుకు ఫౌండేషన్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. మండలంలో ఏకకాలంలో అనేక సేవా కార్యక్రమాలకు ప్రత్యేక చొరవ చూపుతూ ముందుకు వచ్చిన ధార్మిక్ సేవ ఫౌండేషన్ ప్రతినిధులను మండలవాసులు అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# ఘణంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. పుట్టిన రోజు వేడుకలు






**గోకవరం. అఖండ భూమి న్యూస్ జూలై 19:** జగ్గంపేట జన సేన పార్టీ ఇంచార్జ్ తుమ్మల పల్లి రమేష్. జన్మ దిన వేడుకలు తన నివాసం రామచంద్ర పురంలో. గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోకవరం మండలం అధ్యక్షులు జన సేన నాయకులు. పదిలం మురళి నవ నాసి విష్ణు అధిర్యంలో జన సేన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని. ర్యాలీ గా గోకవరం నుంచి రామ చంద్ర పురం వెళ్ళి తుమ్మల పల్లి రమేష్ కి జన్మ దిన శు భాకాంక్షలు తెలియజేసారు. జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన జన సైనుకలకి తన నివాసం వద్ద బోజన ఏర్పాటులు ఘనంగా నిర్వహించారు . రామచంద్ర పురం అంతా పండుగ వాతావరణం ల నెలకొంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నియోజక వర్గంలో ఉన్న జన సేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి. ఎస్సై పవన్ కుమార్



**మాచవరం జులై 19 (అఖండ భూమి న్యూస్):** రౌడీ షీటర్లు గ్రామాల్లో సత్ప్రవర్తన కలిగి ఉండాలని మాచవరం ఎస్సై పవన్ కుమార్ హెచ్చరించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు ఆదివారం మాచవరం పోలీస్ స్టేషన్ లో పలు గ్రామాల రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గ్రామాల్లో అలజడులు, గొడవలు, అల్లర్లు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలని ఆయన సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

# చిలకలూరిపేటలో పేకాట రాయుళ్ల అరెస్టు..

రూ.13,200 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం..

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్



**చిలకలూరిపేట జూలై 19 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని బొప్పూడి గ్రామ సమీపంలో జాతీయ రహదారి నేషనల్ హైవే-16 పక్కన ఉన్న పొలాల్లో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను చిలకలూరిపేట రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో తన సిబ్బందితో కలిసి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 13,200 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. చిలకలూరిపేట మండల పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్లబొజ్జా రెడ్డికి వినతి పత్రం

బిజెపి పార్టీ మండల నాయకులు




**కొయ్యూరు అల్లూరి జిల్లా జులై 19 అఖండ భూమి:** గిరిజన ప్రాంతంలో నెలకొన్న వివిధ సమస్యలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బొజ్జారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు బిజెపి మండల నేతలు తెలిపారు. కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం జలదంలో జరిగిన గిరిజన హక్కులు సమస్యలపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న కొయ్యూరు మండల బిజెపి నేతలు పలు సమస్యలను ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా గిరిజనులకు సంజీవనైన 1/70 చట్టం పటిష్టంగా అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు, జీవో నెంబర్ 3 ని తిరిగి పునరుద్ధరించాలని, సాధ్యం కానీ పక్షంలో గిరిజన ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు శత శాతం ఉద్యోగ భద్రత కల్పించే జీవో నైనా రూపొందించి అమలు పరచాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేసినట్లు నేతలు తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో బాక్సైట్ తవ్వకాలు మొదలుపెడితే భవిష్యత్తులో గిరిజనుల జీవితాలు అధ్వానంగా తయారయ్యే పరిస్థితి నెలకొంటుందని కావున బాక్సైట్ తవ్వకాల యోచనను సైతం విరమించుకునే విధంగా చర్యలు చేపట్టాలని చైర్మన్ ను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. వీటన్నింటిపై ఆయన సానుకూలంగా స్పందించారని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్, జిల్లా నేత రాజు, లోకుల కిరణ్, మురళీకృష్ణ తెలిపారు.

# దుర్గమ్మకు గంగమ్మకు బోనాలు సమర్పించిన మహిళలు

దేవాలయాల్లో ఆషాడ మాస భక్తుల కోలాహలం



**మాచవరం ఆగస్టు 19. (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల పట్నంలో ఆషాడ మాసం మొదటి ఆదివారం సందర్భంగా గంగమ్మ తల్లి దేవాలయంలో భవాని నగర్ లో వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు కలిసి బిందెలతో వేప మండల కట్టుకొని పట్టణంలో ఊరేగింపు నిర్వహించి ర్యాలీగా ఆయా దేవస్థానం వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు పొంగళ్ళు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. దేవస్థాన కమిటీ భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు. గంగమ్మ తల్లి కనకదుర్గ అమ్మ వాళ్లను దేవస్థాన కమిటీ ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన దేవస్థాన ప్రాంగణాలు జాతరను తలపించింది

# టీడీపీ రాజ్యసభలో కొత్త శక్తి.. కొత్త ఉత్సాహం!



**చిలకలూరిపేట జూలై 19 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ నూతన రాజ్యసభ సభ్యులకు మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఘన సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలే బలం.. ప్రజా సేవే లక్ష్యం. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాజ్యసభలో టీడీపీ గళం మరింత బలంగా వినిపించాలని రాష్ట్ర అభివృద్ధికి ,నిరుద్యోగ యువతి యువకుల ఉద్యోగ కల్పన సాకారం చేసేందుకు బహుళ ప్రయోజనాలు సాకారమయ్యే లాగా రాష్ట్రనికి పెట్టుబడులు వచ్చే విధముగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు,సినీ నటులు మురళీ మోహన్,పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని నూతన రాజ్యసభ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,చొప్పెల్ల శాఖ నందు కస్టమర్ ఆవుట్ రిచ్ కార్యక్రమం.




**ఆలమూరు,జూలై 19(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాఖ నందు కస్టమర్ అవుట్ రిచ్ కార్యక్రమం శనివారం(18.7.2026న) బ్యాంకు మేనేజర్ గొల్లు గణేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంకు వారు ఖాతాదారులకు అందించే సేవాలు,డిపాజిట్లుద్వారా వచ్చే వడ్డీ రేట్లు,లాకర్ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్,ఇన్స్యూరెన్స్ పాలసీలు,వ్యక్తిగత లోన్లు, ఇతర అంశాలపై బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ గొల్లు గణేష్ వివరించినారు.ఈ సమావేశం నందు గ్రామ ప్రజలు,ఖాతాదారులు,బ్రాంచ్ స్టాఫ్ ఆర్ సంతోష్ కుమార్, వి రవి కుమార్, కె నాగబాబు, కె దుర్గాప్రసాద్, డి లక్ష్మి,కె చంద్రశేఖర్,దుర్గయ్య, చందు,డ్వాక్రా యానిమేటర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రాకపోకలకు నరకం



**జులై 19 అఖండ భూమి న్యూస్ నాతవరం:** నాతవరం మండల కేంద్రంలో రాకపోకలకు నరకంగా మారిందని కొందరు వాపోయారు నాతవరం గ్రామం పంచాయతీ కార్యాలయం సమీపంలో గల నాయుడుపాలెం వెళ్ళు రోడ్డు ఇరుపక్కల ఆక్రమణకు గురై నందున వాహనదారులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నామని ఈ మార్గం ద్వారా సన్ షైన్ స్కూల్ కి సాయిబాబా గుడికి వెళ్లే బస్సులు ఆటోలకు ఇబ్బంది కరంగా మారిందని నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి ఇరుకవడంతో ప్రమాదం వాటిల్లుతుందని భయబ్రాంతులకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సాగించి రోడ్డుని ఆక్రమణకు గురైన వాటిని సరిచేసి వాహన దారులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు వాపోయారు

# అధిక క్వారీ రాళ్లు లోడుతో వెళ్తున్న లారీ పై. కేసు నమోదు

ఎస్సై నాగమణి



**అఖండ భూమి న్యూస్ జూలై 19:** తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం గోకవరం వైపు నిత్యం ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చే క్వారీ లారీలు అధిక లోడుతో వెళ్తున్న. పట్టించుకునే నాథుడు లేకపోవడంతో ప్రజలు అందరూ ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తూ ఉంటున్నారు. రాత్రి. 7 గంటల సమయంలో వాహన దారుడు పీ వెంకటేశ్వరరావు మీద. లారీ లో నుంచి. రాళ్ళు పడి కన్ను కు గాయం అయింది అని వెంటనే ఎస్సై నాగమణి కి సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని. లారీ నీ ఆపి కేసు నమోదు చేసి డ్రైవర్ మీద. అధిక లోడు . నిర్లక్ష్యపు డ్రైవింగ్. ఓవర్ స్పీడ్. అని సెక్షన్లు వేసి. లారీ ఓనర్ మీద. కూడా. కేసు నమోదు చేశారు. గోకవరంలో నిత్యం వాహనాలతో రద్దీగా ఉండటం వల్ల. వాహన దారులు ఇలాంటి వాటిలో జాగ్రత్త వహించాలని. అలాగే. లారీ డ్రైవర్ మీద కేసుతో పాటు మిగిలిన లారీలు అధిక లోడుతో మళ్ళీ గోకవరం రోడ్ లో కనిపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాగే ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదును దృష్టిలో పెట్టుకుని ప్రతి లారీ ఓనర్లు బాడీ లెవెల్ లో మాత్రమే క్వారీ రాళ్ల రవాణా చేసుకోవాలని ఆదివారం మీడియా మిత్రులకు సమాచారం అందించారు .

# శ్రీ కరుణ ఆశ్రమం ఆధ్వర్యంలో మారెళ్ళ మోటులో గిరిజన ప్రజలకు భోజన ఏర్పాటు





**మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల జులై 19 (అఖండ భూమి న్యూస్ ):** మార్కాపురం జిల్లా దోర్నాల మండలం ఆరెళ్ళ మోటు గిరిజన ప్రజలను ప్రేమించి శ్రీ కరుణ ఆశ్రమ సర్వీసులో భాగముగా గిరిజన ప్రజలకు భోజన సదుపాయం కలుగజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ కరుణ ఆశ్రమ డైరెక్టర్ కాశయ్య బాలకృష్ణ,చిన్న గోవిందులు, వెంకటేశ్వర్లు వీరనారాయణ చిన్న మున్నయ్య వంట మాస్టర్ నాగయ్య అందరి సహకారంతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు ఆకలితో ఉన్నవారికి గిరిజన ప్రజలకు ఒక్కపూటైనా భోజనం పెట్టాలని శ్రీ కరుణ ఆశ్రమం ఆశయమని తెలియజేయడం జరిగింది ఈ సర్వీసును పెద్దలందరూ సపోర్ట్ చేస్తూ మాకు అన్ని విధాలుగా సహకరించిన గ్రామ పెద్దలందరికీ డైరెక్టర్ కాశయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆకుల నాగన్న ను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి.






**ఆలమూరు,జూలై 19(అఖండ భూమి న్యూస్):**ఆంధ్ర తెలంగాణ రాధా-రంగ మిత్ర మండలి ఛారిటబుల్ ట్రస్ట్ కొత్తపేట నియోజకవర్గం యూత్ అధ్యక్షులుగా నియమించబడ్డ ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన ఆకుల నాగన్న. ఈ సందర్భంగా గోపాలపురం వైయస్సార్ సిపి క్యాంప్ ఆఫీస్ లో వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆకుల నాగన్న ను అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ, యువతలో సేవా భావాన్ని పెంపొందిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడంలో ఆకుల నాగన్న కీలక పాత్ర పోషించాలని అన్నారు,నాగన్న నాయకత్వంలో కొత్తపేట నియోజకవర్గంలో రాధా-రంగ మిత్ర మండలి ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని చిర్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి,రామచంద్రపురం నియోజకవర్గ పరిశీలకులు కర్రి నాగిరెడ్డి, వైసిపి ఆలమూరు మండల కన్వీనర్, చెముదులంక గ్రామ మాజీ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్,వైసిపి నాయకులు నామాల శ్రీనివాస్,తోరాటి గోవిందు,కోలా నాని, మోటూరి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,నర్సిపూడి శాఖ ఆవరణలో బ్యాంకింగ్ సేవలపై అవగాహన కార్యక్రమం.



**ఆలమూరు,జూలై 19(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,నర్సిపూడి శాఖ ఆవరణలో శనివారం(18.7.2026న) బ్యాంకింగ్ సేవలపై బ్యాంకు మేనేజర్ నీలం శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాతా దారులకు ఈ బ్యాంకు అందిస్తున్న వివిధ డిపాజిట్ పథకాలు, ఋణ సదుపాయాలు, భీమా పథకాలు, లాకర్ సదుపాయాల తో పాటు డిజిటల్ బ్యాంకింగ్ వినియోగదారులకు సూచనలు మరియు సురక్షిత వినియోగం గురించి మేనేజర్ నీలం శ్రీనివాస్ రావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ ఎమ్. రాహుల్,క్యాషియర్ కె. కె. కిరణ్ కుమార్ మరియు డిపాజిటర్లు,రైతులు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానానికిప్రముఖులకు ఆహ్వానం



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ 19:** శ్రీశైలక్షేత్రాన్ని సందర్శించాలని కోరుతూ పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లుగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా పలువురు కేంద్రమంత్రులను, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులను క్షేత్రానికి విచ్చేసి శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవాలని కోరుతూ ధర్మకర్తల మండలి తరుపున ఆహ్వానిస్తున్నట్లుగా పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రంలోని పలువురు శాసనసభ్యులను, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పారిశ్రామికవేత్తలను, ప్రముఖులను, సంఘసేవకులను ఆహ్వానించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా దాతలను ఆహ్వానించుటలో భాగంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులను కూడా క్షేత్రాన్ని సందర్శించాలని కోరనున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా క్షేత్రాభివృద్ధికి ఇతోధికంగా దాతల సహకారాన్ని కూడా పొందడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ క్షేత్రాన్ని దర్శించే సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు భక్తులకు మౌలికసదుపాయాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోందన్నారు. ఇప్పటికే భక్తులరద్దీ రోజు రోజుకు పెరుగుతోందన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక మహారాష్ట్రాలతో పాటు పలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా క్షేత్రాన్ని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారన్నారు. కాగా శ్రీశైలక్షేత్రం ఎంతో మహిమాన్వితమైనదన్నారు. మరెక్కడాలేని విధంగా జ్యోతిర్లింగం మరియు శక్తిపీఠం ఒకే ఆలయ ప్రాంగణములో వెలసివుండడం ఈ క్షేత్రం యొక్క విశేషమని అన్నారు. అంతేకాకుండా శ్రీశైలం అనాదిక్షేత్రంగా కూడా ప్రసిద్ధమైందని కూడా పేర్కొన్నారు. అందుకే క్షేత్రాన్ని మరింత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పలు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినీ విద్యార్థులు అపరమతంగా ఉండాలి. డాక్టర్ అన్వేష్




సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ అన్వేష్ అన్నారు. మాచవరం స్కాలర్స్ విద్యాసంస్థల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు సూచనలు వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయాన్నే అరగంటసేపు ఎండలో నిలబడాలని తద్వారా డి.విటమిన్ లభిస్తుంది అన్నారు ప్రతిరోజు కోడిగుడ్డు పాలు తీసుకోవాలన్నారు అలాగే ఉడికించిన ఆకు కూరలతో ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అలాగే శరీర ధృఢత్వం కొరకు ప్రతిరోజు ఎక్ససైజ్ మరియు యోగాసనాలు వేయరన్నారు అలాగే మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే దోమల ప్రబలి మలేరియా డెంగు వ్యాధుల ప్రభలిస్తాయన్నారు ఎప్పటికప్పుడు విద్యార్థులు గోరువెచ్చని నీటిని తీసుకోవాలన్నారు ఎటువంటి వ్యాధులు సంక్రమించిన వెంటనే హాస్పిటల్ లో సందర్శించి వైద్య సేవలు తీసుకోవాలన్నారు డాక్టర్ సలహాలు మేరకే మందులు వాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో స్కాలర్స్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ జయకృష్ణ ఉపాధ్యాయ బృందం సిహెచ్ఓ వెంకటేశ్వరమ్మ సీనియర్ స్టాఫ్ నర్స్ సరస్వతి ఏఎన్ఎం వై హైమావతి, నరసమ్మ ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ 19:** పి,మంగేశ్వరి, హైదరాబాద్ వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళంగా రూ. 1,00,011 /- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## మాచవరంలోఅనారోగ్య కారణాలతో మాజీ సర్పంచ్ భార్య లక్ష్మమ్మ మృతి



**మాచవరం జులై 19 అఖండ భూమి న్యూస్:** మాచవరం మాజీ సర్పంచ్ వంకాయల వీరయ్య భార్య లక్ష్మమ్మ అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందింది. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో ఇంటి వద్దనే చికిత్స తీసుకుంటుంది. గ్రామంలో ఎటువంటి కార్యక్రమాలు అయినా ముందుండి వంకాయల కుటుంబం నడిపిస్తుంది అలాగే లక్ష్మమ్మ మృతి ఎంతో బాధాకరమని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. వీరి కుమారుడు వంకాయల విజయలక్ష్మి రామారావు మాచవరం మండలం ఉపాధ్యక్షురాలుగా పనిచేశారు రాజకీయ కుటుంబంగా పేరు గడించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మరియు టిడిపి నాయకులు లక్ష్మమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు సోమవారం ఉదయం 10 గంటలకు లక్ష్మమ్మ అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ 19:** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాశ్రీ కామారెడ్డి కూచిపూడి కళాక్షేత్రం, కామారెడ్డి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, మంజునాథా, లింగాష్టకం, ఓంకారనాదం, శివస్తుతి తదితర గీతాలకు శ్రీధన్య, మోక్షిత, అక్షరశ్రీ, ప్రణవశ్రీ, స్వాతి, అమృత, హర్షిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## ఆక్రమణలతో ఇరుకైన రహదారి.. వాహనదారులకు తిప్పలు



**నాతవరం ( అఖండ భూమి ):** మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో నాయుడుపాలెం వెళ్లే రహదారి ఆక్రమణల కారణంగా ఇరుకుగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రహదారికి ఇరువైపులా జరిగిన ఆక్రమణల వల్ల ఈ మార్గంలో రాకపోకలు రోజురోజుకూ కష్టసాధ్యంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి ద్వారా సన్‌షైన్ స్కూల్‌కు వెళ్లే పాఠశాల బస్సులు,సాయిబాబా ఆలయానికి వెళ్లే భక్తులు, ఆటోలు,ఇతర వాహనాలు నిత్యం ప్రయాణిస్తుంటాయి. అయితే రోడ్డు ఇరుకుగా మారడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలను తొలగించి, రహదారిని విస్తరించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఎద్దులదొడ్డి గ్రామంలో గ్రేస్ ఎండార్స్మెంట్ మిషన్ సర్వీస్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం




**తుగ్గలి, జూలై 19 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలంలోని ఎద్దులదొడ్డి గ్రామంలో గ్రేస్ ఎండార్స్మెంట్ మిషన్ సర్వీస్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎన్ఎం అరుణ మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, అతిసారం వంటి వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, తాగునీటిని మరిగించి తాగడం, ఆహార పరిశుభ్రత పాటించడం, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని సోషల్ సర్వీస్ సభ్యుడు జి. పాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడితేనే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని ఆరోగ్య సూచనలను తెలుసుకున్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్న

ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



ఎర్రగొండపాలెం ఆదివారం నాడు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినటువంటి తిరుమల లో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శి ఎమ్మెల్యే ప్రకాశం ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని,రాష్ట్రంలోని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని,కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు తెలియజేశారు.

## మాచవరం పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డులు. ఎంఈఓ శ్రీధర్



**మాచవరం జులై 19 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను నరసరావుపేట భువనచంద్ర టౌన్ హాల్ నందు సోమవారం 10 గంటలకు విద్యార్థులతో జరిగే షైనింగ్ స్టార్స్ కార్యక్రమా నందు పాల్గొనాలని పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి జయ రామారావు గారి ఆదేశాల మేరకు మాచవరం మండల ఎంఈఓ శ్రీధర్ తెలిపారు పల్నాడు జిల్లాలో 186 మంది పదవ తరగతి విద్యార్థులకు 38 మంది ఇంటర్ విద్యార్థులకు 20000 రూపాయలు నగదు రసం శాపత్రం మెడల్ అందజేస్తున్నారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పదో తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరు కావాలని ఎంఈఓ శ్రీధర్ కోరారు. మాచవరం మండలంలో ఏటుకూరి వనజ, కొత్త చైతన్య లక్ష్మి, పోలిశెట్టి సుబ్బరామయ్య, షేక్ బషీర్ వడ్డేటి లక్ష్మీ దుర్గ భాయ్ ,పాకాల పాటి మృదుల ఈ ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యారన్నారు

## బహుజనుల బద్ద శత్రువులు కాంగ్రెస్ ,బిఆర్ఎస్, బిజెపి పార్టీలు...

బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 19 (అఖండ భూమి న్యూస్);** బహుజనుల బద్ద శత్రువు లు బిజెపి కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీ లు అని రానున్న ఎన్నికల్లో తెలంగాణ లో ఆ పార్టీ లని ఓడించాలని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు ఏర్పాటు చేసిన జహీరాబాద్ పార్లమెంట్ సమావేశం కి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. రోడ్డు భవనాల అథితి గృహం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ముందుగా బహుజన పితామహులైన మహాత్మా పూలే , బాబాసీహేబ్ అంబేద్కర్ మాన్యవర్ కాన్షీరామ్ ల చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల (26న) ఇరవై ఆరు న కామారెడ్డి లో చత్రపతి సాహూజీ మహారాజ్ రిజర్వేషన్ల దివ్యనోత్సవ సభ కి వేలాది గా హజరు కావాలని యువత కు పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడ బహుజనుల వ్యతిరేక ప్రభుత్వాలే అని విమర్శించారు. ఇవి రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలు అని అన్నారు. దేశంలో బిసిలు అన్ని రంగాలలో వెనుకబడి పోవడానికి కారణం కాంగ్రెస్ బిజెపి పార్టీ లే అని అన్నారు. నలబై మూడు ఏండ్లు బిసిలకు ఏ రంగంలో రిజర్వేషన్ లు అమలు కాక పోవడానికి కారణం కాంగ్రెస్ బిజెపి లే అని అన్నారు. బీఎస్పీ పోరాటం వలన మాన్యవర్ కాన్షీరామ్ గారి పోరాటం వలన వి పి సింగ్ ప్రభుత్వం దిగివచ్చి ఇరవై ఏడు శాతం రిజర్వేషన్ లు అమలు చేసిందని అన్నారు. బిజెపి రాజ్యాంగం రద్దు చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని అన్నారు. రాజ్యాంగం రక్షణ కోసం ప్రజలందరు బహుజన్ సమాజ్ పార్టీ అధినాయకురాలు బెహన్ జీ కుమారి మాయావతి గారి నాయకత్వంలో తెలంగాణ లో బహుజన రాజ్యం ఏర్పాటు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ గైని గంగాధర్, పార్లమెంట్ ఇంచార్జి ఉబ్బిత్ వార్ రోహిదాస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గొల్ల సతీష్ , సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జు. అశోక్,జుజ మెంబర్ బాసిగే ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు మర్లు సాయి బాబు నారాయణ ఖేడ్ అసెంబ్లీ అధ్యక్షులు తుకారాం, ఉపాధ్యక్షులు కాషాయ్యా, జిల్లా కార్యదర్శి పరుశరామ్,అసెంబ్లీ ఇంచార్జి రాసిగొల్ల బాబు, ఎర్ర గోపాల్,అసెంబ్లీ అధ్యక్షులు బంగారి జైపాల్, ఉపాధ్యక్షులు షేరే అశోక్, కార్యదర్శి +. లాలు, కోశాధికారి ఎర్రోళ్ల ప్రేమ్ కుమార్,బేగరి గంగాధర్, గైని సాయిరాం,బాన్స్ వాడ అసెంబ్లీ ఇంచార్జి లు హిబ్రహీం,అక్కం గారి శ్రవణ్ కుమార్,అసెంబ్లీ అధ్యక్షులు అక్కం గారి జగన్,ఉపాధ్యక్షులు ఆశగాళ్ల రవి,ప్రధాన కార్యదర్శి గుప్తా సుధీర్,కార్యదర్శి వాణ అహ్మద్, కోశాధికారి అక్కం గారి బాలరాజ్,ఏడు అసెంబ్లీ ల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జులై 20న చలో మంచిర్యాల కలెక్టరేట్ ను జయప్రదం చేయండి







**బెల్లంపల్లి జులై 19(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ బిల్డింగ్అదర్ కన్స్ ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సీ (డబ్ల్యూఎఫ్ఐ-సీఐటీయూ)పిలుపులో భాగంగా ఆదివారం సిఐటియు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అబ్బోజు రమణ సిఐటియూ మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు చల్లూరి దేవదాస్ మాట్లాడుతూ...కార్మిక సోదరి సోదరులారా భవన నిర్మాణ కార్మికులారా మేల్కొనండి వెల్ఫేర్ బోర్డు రక్షణకై కదలిరండి. భవన నిర్మాణ కార్మికులను దగా చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ హెల్త్ డ్రస్సుల పేరుతో కోట్లాది రూపాయలను దొరినియోగం లేబర్ కోడ్స్ రద్దు చేయాలి వెల్ఫేర్ బోర్డును రక్షించుకుందాం కార్మిక సోదరి సోదరులారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయటానికి సన్నదమైంది చట్టం 1996లో అలాగే సెన్స్ చట్టం ధ్వంసం కాబోతున్నది సామాజిక భద్రత కోడ్లో భాగంగా వెల్ఫర్ బోర్డు ద్వారా అమలు జరిపే స్కీములన్నిటిని ప్రైవేటీకరించబోతున్నది 50 లక్షల వరకు విలువ చేసే ఇండ్ల నిర్మాణాలకు పన్నులు వేయవద్దని సామాజిక భద్రత కోడ్ చెబుతున్నది ఈ చర్యల వల్ల భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు మనుగడే ప్రశ్నార్థకంగా మారనుంది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును బలహీనపరిచే చార్యను వేగంగా అమలు చేస్తున్నది వెల్ఫర్ బోర్డ్ స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు 346 కోట్లు సిఎస్సి హెల్త్ టెస్టులు పేరుతో 750 కోట్లు కంపెనీలకు దోచిపెట్టింది భవన నిర్మాణ కార్మికులకు హక్కుగా అమలు చేయవలసిన సంక్షేమ పథకాలను విస్మరించి ప్రైవేట్ బడా కార్పొరేట్ కంపెనీల బొజ్జలు నింపుతుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వం దారిలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తూ నిర్మాణ కార్మికులను త్రువా అన్యాయం చేస్తున్నది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ దగాకూరు విధానాలను ప్రతిఘటించేందుకు సన్నగా అవుతాం 2026 జూలై 20న రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసన ధర్నాలో పెద్ద ఎత్తున భవనం అలాగే ఇతర నిర్మాణ కార్మికులంత పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**డిమాండ్స్**

1)ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జీవో నెంబర్. 12ను రద్దుచేసి వెల్పర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వమే అందించాలి.

2)సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి.

3) సహజ మరణానికి నష్టపరిహారం 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలి.

4)వెల్పర్ బోర్డులో ఉన్న రూల్ 54 వేల పెండింగ్ క్లేమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలి.

5)55 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ నెలకు 6,000 రూపాయలు,పిల్లల చదువులకు స్కాలర్ షిప్ల,గృహ వసతి అద్దలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

6)వెల్పర్ బోర్డు అడ్వైజరి కమిటీని వెంటనే నియమించాలి .సెస్సు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి.

7)రెండు వేల తొమ్మిది నుండి రెన్యువల్ కానీ 13 లక్షలకు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రతిపాదికన వెంటనే రెన్యువల్ చేయాలి.

8)ఇండ్లు లేని భవన నిర్మాణ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

9)అర్హత కలిగిన భవన నిర్మాణ కార్మికులకు నామోజు చేసుకున్న 15 రోజుల్లో గా లేబర్ కార్డులు అందించాలి విచారణ పేరుతో కాలయాపన చేయవద్దు.

10)లేబర్ కార్డు ఉండి కార్మికుడు ఏ రాష్ట్రంలో మరణించిన నష్ట పరిహారాలు ఇవ్వాలి,వలస కార్మికుల పేర్లు బోర్డులో నమోదు చేయాలి. తదితర హక్కుల సాధనకై ఈ యొక్క కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు అబ్బోజు రమణ,సిఐటియు జిల్లా కమిటీ నాయకులు చల్లూరి దేవదాస్,కార్మిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీరామ్ నగర్ కాలనీలో వైభవంగా చండీ హోమం...!





**ప్రతినిధి కురుపాటి గణేష్ (అఖండ భూమి)జూలై 19:** నల్లగొండ జిల్లా నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఆదివారం నాడు చండీ హోమ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది..స్థానిక ప్రముఖులు, మిత్రులు వేముల రంజిత్ (పీ.పీ) నివాసంలో ఏర్పాటు చేసిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) వేముల వీరేశం, మరియు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత సంయుక్తంగా హాజరయ్యారు..ఈ సందర్భంగా హోమ గుండం వద్ద శాస్త్రోక్తంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత పాల్గొని, తీర్థప్రసాదాలను స్వీకరించారు..అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆశీర్వచనాలు అందించారు..లోకకల్యాణార్థం, జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు..ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రముఖులు మరియు 'డీసీసీ పున్న కైలాష్ నేత టీం' సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు...

# టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పులిగిల్ల బాలయ్య...!

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా : పులిగిల్ల బాలయ్య...

**ప్రతినిధి కురుపాటి గణేష్ (అఖండ భూమి) జూలై 19:** హైదరాబాద్/యాదాద్రి భువనగిరి జిల్లా మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు టీపీసీసీ దళిత విభాగానికి సంబంధించిన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు..ఈ కమిటీలో వైస్ చైర్మన్లు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు మరియు డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ల నియామకాల అధికారిక జాబితాను విడుదల చేసినట్లు టీపీసీసీ దళిత విభాగం అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు..అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం జాతీయ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ గౌతమ్ ఆమోదంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 మంది క్రియాశీలక నాయకులకు ఈ కమిటీలో వివిధ కీలక పార్టీ బాధ్యతలను అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు..ఈ నియామకాలు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ దళిత విభాగం చైర్మన్ మల్లికార్జున్ కొప్పుల రాజు, మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆశీస్సులు, ఆదేశాల మేరకు జరిగాయని వివరించారు..ఈ నూతన కమిటీలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పులిగిల్ల బాలయ్య ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి మరియు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు..అలాగే, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్



కుమార్ రెడ్డికి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు బాలయ్య మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు ప్రకటించారు..ఈ సందర్భంగా పులిగిల్ల బాలయ్య మాట్లాడుతూ...నాపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయిలో ఇంతటి





| Sl. No. | Name | Designation | Mobile No. |
|---|---|---|---|
| 1 | Narapogu Venkateshwarlu | Vice Chairperson | 9666336989 |
| 2 | Pole Bhaskar | Vice Chairperson | 9505854903 |
| 3 | Pendyala Aanthaiah | Vice Chairperson | 9493810363 |
| 4 | Darji Chenna Rao | Vice Chairperson | 9949227099 |
| 5 | Nathy RamaKrishna | Vice Chairperson | 6304736181 |
| 6 | Bashapaka Sadanandam | Vice Chairperson | 9390105630 |
| 7 | Amith Raj | Vice Chairperson | 9989363545 |
| 8 | Arsham Ashok | Vice Chairperson | 9701046745 |
| 9 | Durgam shekar | Vice Chairperson | 9440001139 |
| 10 | Konki Venkatesh | General Secretary | 8500159700 |
| 11 | Puligilla Balaiah | General Secretary | 9381939676 |
| 12 | [illegible]undepaka Prabhakar | General Secretary | 9348399399 |
| 13 | Manasagari Nagaraju | Secretary | 7702869224 |
| 14 | [illegible]ahankali Ramachandram | Secretary | 9000014782 |
| [illegible] | Allam Ratnaiah | Secretary | 9959930335 |
| [illegible] | Kommagalla Moses | Secretary | 8639764087 |
| [illegible] | Daida Shyam Sunder | Secretary | 9550896022 |
| 18 | Mothe Barik Rao | Secretary | 9010411956 |
| 19 | Kusapati Srinivas | Secretary | 7702418267 |
| 20 | N. Sathyanarayana (Kalakoti) | Secretary | 8074744220 |
| 21 | Nagaram shankar | Secretary | 9885608143 |
| 22 | Hanumandla madhu Babu | Secretary | 9908612657 |
| 23 | Tari shankar | Secretary | 9550272220 |
| 24 | Jangme SahebRao | Secretary | 6302502925 |
| 25 | Talari Pochanna | Secretary | 9912787949 |
| 26 | Vanaraju Thirumalaiah | Secretary | 9441790777 |
| 27 | Gangaram | Secretary | 9440478592 |
| 28 | Goli Mogilanna | Secretary | 9912681783 |
| 29 | Vaddemoni Dasu | Secretary | 9912020142 |
| 30 | K. Om Prakash | Secretary | 9346757501 |

Mobile: +91 9871909964, 9266990078, E-mail: scdepartmentaicc@inc.in, advo.gautam@gmail.com

కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు పార్టీ లీడర్‌షిప్‌కు రుణపడి ఉంటాను..కాంగ్రెస్ పార్టీని రాష్ట్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి, దళిత విభాగం బలాన్ని గ్రామగ్రామానికి తీసుకెళ్లడానికి శాయశక్తులా కృషి చేస్తాను..రాబోయే రోజుల్లో నేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అయ్యేంతవరకు ఒక సైనికుడిలా, దృఢ సంకల్పంతో కృతనిశ్చయంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# పొన్నూరు ఆంజనేయస్వామి దర్శనం బాపట్ల బీచ్ సందర్శనకు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యుల పర్యటన.







**మధిర జూలై 18 అఖండ భూమి:** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు ఈరోజు ఉదయం పొన్నూరులోని ప్రసిద్ధ ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాపట్ల బీచ్‌కు చేరుకుని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సభ్యుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో పర్యటనను కొనసాగించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ,ఇలాంటి ఆధ్యాత్మిక, విహార యాత్రలు సభ్యుల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. పర్యటనలో పాల్గొన్న సభ్యులు ఆంజనేయస్వామి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని, బాపట్ల బీచ్ సందర్శన చిరస్మరణీయ అనుభూతిని మిగిల్చిందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కృష్ణారావు,జంగా శ్రీనివాసరెడ్డి,వెలివెల శ్రీధర్,బుస కోటేశ్వరరావు,కొలగానీ శ్రీనివాసరావు,జింకల కోటేశ్వరరావు,కోలగాని ప్రసాద్,గండూరి రాంబాబు, బనిగండ్లపాటి మూర్తి,షేక్ సుకూర్,శీలం శ్రీనివాసరెడ్డి,గొల్లపల్లి శ్రీనివాస చారి,కంచి పోగు ఆదాం, కస్తాల సతీష్,పిల్లి నరసింహారావు,ఏలూరు దుర్గాప్రసాద్,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి( పి.డి),సామినేని సాంబశివరావు,మేడ గోపీనాథ్,గద్దలకోటయ్య,ఆలా ప్రసాద్,కలర్స్ పాషా,మార్నీడి దిలీప్,మార్తా శ్రీనివాసరావు,షేక్ జానీ,ఫైర్ పిచ్చిరెడ్డి,శాఖమూడి బ్రహ్మయ్య,నీరుకొండ మురళి, ఎర్రమల సాంబశివారెడ్డి,వాసంశెట్టి జనార్దన్ రావు,ఇర్రి వీరయ్య, వైచిన్ని,అంకమ్మరావు,బాజీ, బండారు నరసింహారావు,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి (టీచర్),జనగాం వెంకన్న, కూరపాటి శ్రీనివాస్,వేమిరెడ్డి గోపిరెడ్డి యూనియన్ బ్యాంక్ రామకృష్ణ, కనకం వెంకటేశ్వరరావు,లింగాల శ్రీనివాస్,నైసీ.యశ్విత్ .క్రిష్టి.సాత్విక్ సాయి. ఖ్యాతి.గోకుల్ ఇంతియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## తొలి బోనం కార్యక్రమంలో పాల్గొన్నా టి పి సి సి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 19 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన తొలి బోనం కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తన కుటుంబ సభ్యులు, కాలనీ వాసులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అమ్మవారి కటాక్షంతో రాష్ట్రంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, లికామారెడ్డి పట్టణ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ, కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో వేడెక్కనున్న రాజకీయ వాతావరణం...

మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై కేంద్రం దృష్టి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 19 (అఖండ భూమి న్యూస్);** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో దేశ రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. కీలక బిల్లుల ఆమోదమే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం వ్యూహరచన చేస్తుండగా, పలు అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్)కు సంబంధించిన కీలక బిల్లులు సమావేశాల్లో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. కీలక బిల్లుల ఆమోదానికి అవసరమైన వ్యూహంపై ఎన్డీయే ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ సమావేశాలను సజావుగా నిర్వహించడం, చర్చించాల్సిన అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. మరోవైపు నీట్ పరీక్ష, అయోధ్య విరాళాల అంశాలతో పాటు ఇతర ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ అంశాలపై విస్తృత చర్చకు విపక్షాలు పట్టుబట్టే అవకాశం ఉండటంతో సమావేశాలు వాడివేడిగా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఆగస్టు 13వ తేదీ వరకు కొనసాగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులు, విపక్షాలు లేవనెత్తే అంశాలు దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసే అవకాశం ఉంది.

## కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా విజయవంతం...

– పైడి ఎల్లారెడ్డి సహకారంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 19. (అఖండ భూమి న్యూస్);** తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడుకామారెడ్డి లోనీ సాందీపని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైందని తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రెటరీ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ సుమారు 23 కంపెనీలతో నిర్వహించిన జాబ్ మేళాలో పదవ తరగతి ఇంటర్,డిగ్రీ, పీజీ,బీటెక్,ఎంటెక్, ఐటిఐ, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ పూర్తి చేసిన 270 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వివిధ కంపెనీల్లో ఉద్యోగం పొందుకున్న నిరుద్యోగులను పైడి ఎల్లారెడ్డి అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల హెచ్ ఆర్ లతో పాటు కళాశాల డైరెక్టర్ బాలాజీ రావు,ప్రిన్సిపాల్ సాయిబాబా,మనోజ్, హేమారెడ్డి,రాజు దాస్,రాజశేఖర్,రామకృష్ణ, సురేష్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు ఆవుల ఆదెమ్మ దశదినకర్మకు హాజరైన నాయకులు.



**చింతకాని, జూలై 19 అఖండ భూమి:** చింతకాని మండలంలోని బసాపురం గ్రామంలో కీర్తిశేషులు ఆవుల ఆదెమ్మ గారి దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతకాని మండల బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, గద్దం శ్రీనివాసరావు, బొట్టు వెంకట రామారావు, పల్నేటి కొండలు, లోయ మల్లేశ్‌రావు, ఎస్కే షరీఫ్, అలాగే సీపీఎం నాయకుడు కిలారి సూర్యప్రకాశ్‌రావు తదితరులు హాజరై, ఆవుల ఆదెమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థి జడల ఆనంద్ మనోహర్ కి అభినందనలు



పాములపాడు, **జూలై 19 (అఖండ భూమి న్యూస్);** పాములపాడు మండలం రుద్రవరం గ్రామ నివాసి జడల రవీంద్ర కుమారుడు జడల ఆనంద్ మనోహర్ ఇటీవలే ఏపీ మోడల్ స్కూల్ లో పదవతరగతి పూర్తి చేసుకుని ఐఐఐటి లో సీటు సాధించడం జరిగింది. ఐఐఐటి లో సీటు సాధించిన విద్యార్థి జడల ఆనంద్ మనోహర్ కి గ్రామ టీడీపీ నాయకులు రాచపూడి సురేష్, కరీంబాషా పూలమాలలు , శాలువ కప్పి సన్మానించడం జరిగింది. విద్యార్థి జడల ఆనంద్ మనోహర్ ఉన్నత చదువులు బాగా చదువుకొని, భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడల శ్రీను, బందేల శ్రీను, చంటి, శరత్, ఇర్ఫాన్, సుశాంత్, సాయి,శేఖర్ పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవాన్ని సందర్బంగా వినూత్న వేడుకలు...!

ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పరిశుభ్రతను పాటించాలి

మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం



**ప్రతినిధి కురుపాటి గణేష్ (అఖండ భూమి)జూలై 19:** చండూరు పట్టణం నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..మొక్కలు నాటడం, కాలుష్య నివారణపై సందేశాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని వివరించారు..మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని విద్యార్థులకు వివరించారు..ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రతను పాటించడం, ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉపాధ్యాయులు తెలిపారు..పర్యావరణ పరిరక్షణ ద్వారానే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందుతుందని పేర్కొన్నారు..విద్యార్థులు మొక్కలను నాటి వాటిని నిరంతరం సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు..కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు..మొక్కలను సంరక్షించడం, పరిశుభ్రతను పాటించడం, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు...

# చిన్నారులను ఆశీర్వదించిన : డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ (అఖండ భూమి)జూలై 19:** నల్లగొండ జిల్లా నల్లగొండ పట్టణ కేంద్రంలోని స్థానిక శివాంజనేయ గార్డెన్స్‌లో ఐ.బీ.సీ న్యూస్ ఛానల్ కెమెరామాన్ మేడి వినోద్ కుమార్ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది..ఈ శుభకార్యానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..వేడుకకు విచ్చేసిన పున్న కైలాష్ నేతకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు..అనంతరం ఆయన నూతన పట్టు వస్త్రాలు ధరించిన చిన్నారులను ప్రత్యేకంగా కలిసి, వారిని ఆశీర్వదించి అక్షతలు వేశారు..చిన్నారులు ఆయురారోగ్యాలతో, ఉన్నత చదువులు చదువుకుంటూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..మీడియా రంగంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వినోద్ కుమార్ కుటుంబంలో జరిగిన ఈ వేడుకకు హాజరుకావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు..ఈ మంగళకరమైన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేతతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రముఖులు, పున్న కైలాష్ టీం సభ్యులు, వినోద్ కుమార్ అభిమానులు, పాత్రికేయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..తరలివచ్చిన అతిథులందరితో శివాంజనేయ గార్డెన్స్ కళకళలాడింది..విచ్చేసిన ప్రతి ఒక్కరికీ మేడి వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు...

## షబ్బీర్ అలీని కలిసిన బీబీపేట సర్పంచ్ సద్వికి సాయినాథ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 19 (అఖండ భూమి న్యూస్);** హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని ఆదివారం మర్యాదపూర్వకంగా బీబీపేట్ సర్పంచ్ సాధ్విక సాయినాథ్ కలిశారు. బీబీపేట్ మండలానికి రూ. 17.50 లక్షలతో నూతనంగా వెటర్నరీ ఆసుపత్రి ని మంజూరు చేయించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపి వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

-బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు సబ్జెక్టుల్లో ఖాళీలు

-నేటితో అభ్యర్థుల దరఖాస్తులకు ఆఖరి రోజు

-ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్





**బెల్లంపల్లి జులై 19(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను గెస్ట్ లెక్చరర్లుగా పని చేయుటకు అర్హులైన అభ్యర్థులు నేటి సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. తెలుగు,ఇంగ్లీష్,కంప్యూటర్స్, మ్యాథమెటిక్స్,జువాలజీ,కామర్స్, టాక్సేషన్,పొలిటికల్ సైన్స్ సబ్జెక్టుల్లో పోస్టులు ఖాళీగా ఉందని వెల్లడించారు.సంబంధిత సబ్జెక్టులో 55 శాతం (ఎస్సీ/ఎస్టీలకు 50%) మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అయితే పీహెచ్డీ,నెట్,సెట్ వంటి అత్యున్నత విద్యార్హతలు కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.గత విద్యా సంవత్సరం పనిచేసిన గెస్ట్ లెక్చరర్లకు ప్రస్తుత రిక్రూట్మెంట్లో ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. డిగ్రీ విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించగలిగే వారికి ప్రాధాన్యం లభిస్తుందని పేర్కొన్నారు.బోధన అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.డెమో మరియు ఇంటర్వ్యూలు ఈనెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు మంచిర్యాలలోని ప్రభుత్వ ఐడి డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ చెప్పారు. వివరాలకు 9959269975 నెంబర్ లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు...

## సుభాష్ రోడ్‌లో నూతన "రామ్ ఫుట్‌వేర్" షాపును ప్రారంభించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 19 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి పట్టణంలోని సుభాష్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ ఫుట్‌వేర్ షాపును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని, ఆకాంక్షించారు. మంచి నాణ్యత కలిగిన పాదరక్షలను అందుబాటు ధరలకు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. "కస్టమర్ల సంతృప్తే వ్యాపార విజయానికి మూలం. నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడం ద్వారా మంచి పేరు సంపాదించుకోవాలి" అని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో,డిసిసి జనరల్ సెక్రెటరీ,నిమ్మ విజయకుమార్ రెడ్డి,జూలూరు సుధాకర్,మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్,మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, జమీల్,చాట్ల వంశీ,పిడుగు సాయిబాబా, రంగ రమేష్ గౌడ్,యూత్ నాయకులు, శశి,మున్ను అరుణ్, రాహుల్, చంద్రశేఖర్, ఆకాష్ ను పాల్గొన్నారు.

# ముఖేష్ అంబానీ, ఆదానీల అదృష్టాన్ని మార్చిన కాల్పుల విరమణ



మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ.. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల అదృష్టం మారిపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే ముఖేష్ అంబానీ రూ.100 బిలియన్లు లేదా అంతకంటే ఎక్కువ సంపద కలిగిన బిలియనీర్ల గుంపులో చేరారు. మరోవైపు ప్రపంచంలోని టాప్ 20 ధనవంతుల జాబితాలో గౌతమ్ అదానీ చోటు దక్కించుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటాను పరిశీలిస్తే, ఆసియాలోని అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ నికర విలువ 5 రోజుల్లో 6 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు పెరిగింది. ఇప్పుడు ఇద్దరు బిలియనీర్ల నికర విలువ ఎంత ఉందో తెలుసుకుందాం.

**ముఖేష్ అంబానీ సంపద ఎంత పెరిగింది?**

గత ఐదు పని దినాలలో ఆయన నికర విలువలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ముఖేష్ అంబానీ మొత్తం నికర విలువ మే 9న %వి%99 బిలియన్లు కాగా, మే 16న అది %వి%105 బిలియన్లకు పెరిగింది. అంటే 5 పని దినాలలో ముఖేష్ అంబానీ నికర విలువ 6 బిలియన్లకు పైగా అంటే రూ.51 వేల కోట్లకు పైగా పెరిగింది. ముఖేష్ అంబానీ 100 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన ఎలైట్ గ్రూపులో చేరారు. కాల్పుల విరమణ తర్వాత, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో మంచి పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత అతని నికర విలువలో పెరుగుదల ఉంది.

**అదానీ నికర విలువ కూడా పెరిగింది:**

మరోవైపు గౌతమ్ అదానీ నికర విలువ కూడా బాగా పెరిగింది. ప్రత్యేకత ఏమిటంటే, ఐదు పని దినాలలో అదానీ నికర విలువ అంబానీ కంటే ఎక్కువ పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ నికర విలువ మే 9న %వి%74.4 బిలియన్లు కాగా, మే 16న అది 83.6 బిలియన్లకు పెరిగింది. అంటే గౌతమ్ అదానీ నికర విలువ 9.2 బిలియన్లు అంటే దాదాపు రూ.79 వేల కోట్లు పెరిగింది. అతను ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలో కూడా చేరాడు. అతను ఇదే వేగంతో కదులుతూ ఉంటే, అతను 100 బిలియన్లకు దగ్గరగా చేరుకోవచ్చు.

# పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

భారతీయులు పసిడి ప్రియులు. బంగారం, వెండి వంటి లోహాలను కొనుగోలు చేయడనికి ఎక్కువగా ఇష్టపడతారు. బంగారం నగలు అలంకారానికి, స్టేటస్ సిబంల్ గా మాత్రమే కాదు కరోనా తర్వాత పసిడి, వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పసిడికి వెండి భారీ డిమాండ్ నెలకొంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటాయి. ఈ రోజు (మే 17వ తేదీ) శనివారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. సిడి ప్రియులకు ఊరటనిచ్చేలా గత కొంతకాలం నుంచి బంగారం ధరలు తగ్గతూ వచ్చాయి. నెల క్రితం లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా 95 వేలకు పడిపోయింది. 22 క్యారెట్ల బంగారం 87 దిగువన ట్రేడ్ అవుతోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలనుకున్న వారు షాపులకు ఎగబడ్డారు. మరికొంతమంది మాత్రం బంగారం ఇంకా కొంచెం తగ్గితే తీసుకుందామని అనుకున్నారు. అయితే, ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. బంగారం ధరలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో శనివారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**తెలుగు రాష్ట్రాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ నగరంలో పసిడి ధర శుక్రవారం 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ. 95,130 ఉంది. ఈ రోజు 10 రూపాయలు పెరిగి 95140 లకు చేరుకుంది. మరోవైపు శుక్రవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,200 లు ఉండగా.. 10 రూపాయల మేర పెరిగి 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87210లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన పొద్దుటూరు, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ సహా ప్రధాన నగరాల్లో కొనసాగుతున్నాయి.




**దేశంలో ప్రధాన నగరాల్లో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..**

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధర నిన్నటి కంటే స్వల్పంగా పెరుగుదల నమోదు చేసుకున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87360గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 95290కు చేరుకుంది. ఇక చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, కేరళ వంటి ప్రధాన నగరాల్లో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87,210లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,140లకు చేరుకుంది.

**కృష్ణుడు ప్రతిష్టించిన లింగం.. షుగర్ వ్యాధిని నయం చేసే ఆలయం..**

**నేటి వెండి ధరలు**

బంగారం తర్వాత అధికంగా కొనుగోలు చేసే లోహం వెండి .. దీని ధరలు గత కొంత కాలంగా మెల్లగా దిగుతూ వస్తున్నాయి. ఈ రోజు కూడా కేజీకి రూ. 100 లు తగ్గి వెండి ధర రూ. 1,07,900లకు చేరుకుంది. పెరిగిన బంగారం ధరలు.. తగ్గుతోన్న వెండి.. నేటి ధరలు ఎలా ఉన్నాయంటే..

# ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఏర్పాటు చేయాలి? చాలా మందికి తెలియని విషయాలు ఇవే!



వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో.. మార్కెట్‌కి వెళ్లి ఏసీ కొనడం పెద్ద విషయం కాదు. కానీ మీ ఎయిర్ కండిషనర్ అవుట్‌డోర్ యూనిట్ ఎక్కడ ఇన్‌స్టాల్ చేయబడిందనే దానిపై పనితీరు ఆధారపడి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. గదిని చల్లబరచడం కంప్రెసర్ చేతుల్లో ఉంటుంది. అందుకే మీరు కొత్త ఏసీని ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా లేదా ఇంటిని మార్చిన తర్వాత దాన్ని తిరిగి ఇన్‌స్టాల్ చేసినప్పుడల్లా కంప్రెసర్‌ను ఉంచే స్థలం సరిగ్గా ఉండాలని గుర్తుంచుకోండి. ఏసీ కంప్రెసర్‌ను సరైన స్థానంలో ఉంచనట్లయితే అది చాలా నష్టాలను కలిగిస్తుంది. ఏసీ కంప్రెసర్‌ను తప్పుడు స్థానంలో ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే మొదటి ప్రతికూలత ఏమిటంటే కూలింగ్ సామర్థ్యం తగ్గవచ్చు. దీని అర్థం ఏసీ గదిని చల్లబరచడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. వినియోగం పెరగడం వల్ల విద్యుత్ బిల్లు కూడా పెరగవచ్చు. ఇది మాత్రమే కాదు, ఏసీని తప్పు స్థానంలో ఉంచినట్లయితే ఉష్ణోగ్రత 50 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటే కంప్రెసర్ వేడెక్కే సమస్య ఉండవచ్చు.

**ఏసీ కంప్రెసర్‌ను ఎక్కడ ఉంచాలి?**

వంటి కంపెనీల అధికారిక వెబ్‌సైట్‌లో ఏసీని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ప్రత్యక్ష సూర్యకాంతి లేని ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయాలని చెబుతోంది. అలాగే కంప్రెసర్ నుండి బయటకు వచ్చే వేడి గాలిని ఏదో ఒకదాని ద్వారా నిరోధించబడిన ప్రదేశంలో ఏసీ కంప్రెసర్‌ను అమర్చకూడదు. మీరు మీ ఇంట్లో స్ప్లిట్ ఏసీని ఇన్‌స్టాల్ చేసుకున్నప్పుడు ఇండోర్ యూనిట్ బయటి భాగం ఏ వైపు నుండి బయటకు వస్తుందో గమనించండి. ప్రత్యక్ష సూర్యకాంతి ఉన్న ప్రదేశంలో అవుట్‌డోర్ యూనిట్‌ను ఏర్పాటు చేయకూడదు. మీ ఒక ప్రదేశంలో అమర్చబడినప్పటికీ సూర్యకాంతి నేరుగా ఏసీ కంప్రెసర్‌పై పడకుండా నీడను ఏర్పాటు చేసుకోండి.

# డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం.. సామాన్య భారతీయుల జేబుకు చిల్లు!

మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! లకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న 1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, %చీ=×%లు తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే లపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది లేదా 1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది.



# నమ్మలేని ఫీచర్స్‌తో రెండు బైక్స్ రిలీజ్ చేసిన టీవీఎస్.. వారే అసలు టార్గెట్..!



భారతదేశంలో ప్రజలు ఇటీవల కాలంలో మోటార్ బైక్స్ అధికంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా తగ్గుతున్న ప్రజారవాణా సౌకర్యాల కారణంగా ప్రతి ఇంటికి ఓ బైక్ గానీ, స్కూటర్ గానీ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దేశంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైక్స్ కొనుగోలు ఆసక్తి చూపుతారు. ఈ తరహా బైక్స్‌ను టీవీఎస్ కంపెనీ లాంచ్ చేస్తూ ఉంటుంది. తాజాగా టీవీఎస్ ఎంట్రీ లెవల్ కమ్యూటర్ బైక్‌అయిన టీవీఎస్ స్పోర్ట్ బైక్ అప్‌డేట్ వెర్షన్ అయిన ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను లాంచ్ చేసింది. టీవీఎస్ కంపెనీ ఎంట్రీ-లెవల్ కమ్యూటర్ బైక్ అయిన స్పోర్ట్ కు కొత్త అప్డేట్ ఇచ్చి 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ వేరియంట్‌ను విడుదల చేసింది. ఈ కొత్త మోడల్ ధర రూ.59,881 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ బైక్ డిజైన్ గురించి చెప్పాలంటే మోడల్ పెద్దగా మారలేదు. అయితే ఈఎస్ ప్లస్ అపేడేట్ వెర్షన్ స్పోర్టియర్ గ్రాఫిక్స్‌తో పాటు కొత్త రంగు ఎంపికలతో ఆకట్టుకుంటుంది. గ్రే రెడ్, బ్లాక్ నియాన్ రంగులతో లాంచ్ చేసింది. "స్పోర్ట్" బ్రాండింగ్ వెనుక వైపు ప్యానెల్‌లో బోల్డ్ ఫాంట్లో స్పష్టంగా ఆకట్టుకుంటుంది. టీవీఎస్ స్పోర్ట్ ఇంజిన్‌ను 110 సీసీతోనే లాంచ్ చేసింది. అంటే 2025 స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్‌కు శక్తినివ్వడానికి సుపరిచితమైన 109.7 సీసీ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో లాంచ్ చేశారు. అందువల్ల ఈ బైక్ 8 హెచ్‌పీ పవర్ అవుట్ పుట్‌తో పాటు 8.7 ఎన్ఎం పీక్ టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఓబీడీ-2బీ కంప్లైంట్, తాజా ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ఫోర్ స్పీడ్ గేర్‌బాక్స్‌తో అనుసంధానం చేసి వస్తుంది. ఈ బైక్‌పై గంటకు 90 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోవచ్చు. టీవీఎస్ స్పోర్ట్ ఈఎస్ ప్లస్ బైక్ సస్పెన్షన్ విధులను నిర్వహించేందుకు ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక భాగంలో ట్విన్ షాక్ అబ్జార్బర్లను అందిస్తుంది. ఈ బైక్ ట్యూబ్స్ టైర్లతో కూడిన 5-స్పోక్ అల్లాయ్ వీల్‌పై నడుస్తుంది. బ్రేకింగ్ విధుల కోసం ముందు, వెనుక డ్రమ్ బ్రేకలను ఇచ్చారు. స్పోర్ట్ శ్రేణిలో ఇప్పుడు మూడు వేరియంట్లు ఉన్నాయి: సెల్ఫ్ స్టార్ట్ ఈఎస్, సెల్ఫ్ స్టార్ట్ ఎస్ ప్లస్, సెల్ఫ్ స్టార్ట్ ఈఎల్ఎస్. ఈ బైక్స్ ధరలు రూ. 59,881 నుంచి రూ. 71,785 వరకు ఉన్నాయి.

## శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తి బలోపేతం.. డిఫెన్స్ బడ్జెట్ రూ.50 వేల కోట్లు!



ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి.. ఒక చెంపమీద కొడితే రెండు చెంపలు వాయించే కాలమిది. అందుకే మన చుట్టూ శత్రువులు పెరుగుతున్న నేపథ్యంలో దేనికైనా రెడీ అనేలా రక్షణ రంగాన్ని మరింత స్ట్రాంగ్ చేస్తోంది కేంద్రం. ఎలాంటి ఉపద్రవం ఎదురైనా.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేలా ఆయుధ శక్తిని బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా డిఫెన్స్ బడ్జెట్?ను మరో రూ.50 వేల కోట్లను పెంచేందుకు కసరత్తు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పెంచే బడ్జెట్‌ను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయి. ఈ 7 లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళు ,, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. 2025. 2026 సంవత్సరానికి కేంద్రం రక్షణ శాఖకు రికార్డు స్థాయిలో 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, గత 10 సంవత్సరాలలో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది

## ఈ 7 సీటర్స్ కారు ప్రియులకు గుడ్‌న్యూస్.. లక్ష రపాయల వరకు తగ్గింపు..!



రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో.. భారతదేశంలోని 7-సీట్ల కార్ల విభాగంలో మారుతి ఎర్టిగా, కియా కారెన్స్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ విభాగంలో ప్రీమియం కార్లు అప్‌గ్రేడ్ చేయబడిన మారుతి 6, కియా కారెన్స్ క్లావిస్. అతి తక్కువ ధర ఆధారంగా ఈ రెండు కార్లకు సవాలు విసరిన 7 సీట్ల కారు ఇప్పుడు లక్ష రూపాయలు తగ్గింది. దేశంలోనే అత్యంత చౌకైన 7 సీట్ల కారు రెనాల్ట్ ట్రైబర్. దీనిపై మే నెలలో రూ. లక్ష వరకు తగ్గింపు లభిస్తుంది. దీనితో పాటు, రెనాల్ట్ కిగర్, రెనాల్ట్ క్విడ్‌పై కూడా భారీ డిస్కౌంట్లు అందించబడుతున్నాయి.

**రెనాల్ట్ ట్రైబర్ పై డిస్కౌంట్:**

రెనాల్ట్ నుండి వచ్చిన ఈ సబ్-4 మీటర్ల 7-సీటర్ కారు 2024 తయారీ మోడల్‌పై కంపెనీ రూ. 1 లక్ష వరకు తగ్గింపును అందిస్తోంది. ఇందులో రూ.50,000 నగదు తగ్గింపు, రూ. 40,000 ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి. ఇది కాకుండా 2025 లో తయారు చేసిన మోడల్‌పై కంపెనీ రూ. 50,000 నగదు తగ్గింపును ఇస్తోంది. ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 8.98 లక్షల వరకు ఉంటుంది. ఈ ధర ఎక్స్-షోరూమ్ ధర. రెనాల్ట్ ట్రైబర్ 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్‌ను పొందుతుంది. ఇది 72 శక్తిని ఉత్పత్తి చేస్తుంది.

**రెనాల్ట్ క్విడ్, రెనాల్ట్ కిగర్ పై ఆఫర్లు:**

మే నెలలో కంపెనీ అతి చిన్న, చౌకైన కారు రెనాల్ట్ క్విడ్ కూడా లక్ష రూపాయల వరకు తగ్గింపును పొందవచ్చు. ఇది 2024 తయారీ మోడల్‌లో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు, మీరు 2025లో తయారైన కారును కొనుగోలు చేస్తే, మీకు రూ.25,000 తగ్గింపు లభిస్తుంది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, ఇతర పథకాల కింద తగ్గింపులు ఉన్నాయి. ఈ కారు ధర రూ.4.70 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీనికి 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ లభిస్తుంది. ఇది 69 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీని టాప్ వేరియంట్ ధర రూ. 6.45 లక్షల వరకు పెరుగుతుంది. మీడియా నివేదికల ప్రకారం.. రెనాల్ట్ కిగర్ పై రూ.లక్ష వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ కాంపాక్ట్ %ూఖఃం% 2024 మోడల్‌లో ట్రైబర్ లాంటి ఆఫర్ ఉంది. కాగా కంపెనీ 2025 మోడల్‌పై రూ. 50,000 వరకు తగ్గింపును ఇస్తోంది. ఈ కారులో 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది మాన్యువల్‌లో 72 శక్తిని, ఆటోమేటిక్‌లో 100 %ూ% శక్తిని ఉత్పత్తి చేస్తుంది. నిస్సాన్ మాగ్నైట్, హ్యుందాయ్ వెన్యూ లకు ప్రత్యర్థి అయిన ఈ కారు ధర రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై రూ. 11.23 లక్షల వరకు ఉంటుంది.

## పోస్టాఫీసులో అద్భుతమైన స్కీమ్.. ఇందులో డిపాజిట్ చేస్తే రూ.2 లక్షల వడ్డీ




పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్.. పోస్టాఫీసు పొదుపు పథకాలపై మంచి వడ్డీ రేటును పొందవచ్చు. బ్యాంకులతో పోలిస్తే పోస్టాఫీసు వడ్డీ రేట్లు ఇప్పుడు మరింత ఆకర్షణీయంగా మారాయి. పోస్టాఫీసు ఒక పథకం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మీకు నేరుగా రూ.2,24,974 స్థిర వడ్డీ లభిస్తుంది. టీడీ అకౌంట్ (టైమ్ డిపాజిట్) పోస్టాఫీసులో ఓపెన్ చేయవచ్చు. 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల కాలపరిమితి కలిగిన (టైమ్ డిపాజిట్) ఖాతాలు పోస్టాఫీసులో తీసుకోవచ్చు. పోస్టాఫీస్ తన కస్టమర్లకు 1 సంవత్సరం పై 6.9 శాతం, 2 సంవత్సరాల పై 7.0 శాతం, 3 సంవత్సరాల పై 7.1 శాతం, 5 సంవత్సరాల పై 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. మీరు పోస్టాఫీసులో 5 సంవత్సరాల టీడీలో రూ. 5 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 7,24,974 లభిస్తాయి. ఈ మొత్తంలో పెట్టుబడి 5,00,000 తో పాటు వడ్డీ రూ.2,24,974 కూడా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ టీడీ పథకంలో కస్టమర్లు హామీతో చాలా స్థిర వడ్డీ రేటును పొందుతారు. సాధారణ పౌరుడు అయినా లేదా సీనియర్ సిటిజన్ అయినా, అందరు కస్టమర్లు పోస్టాఫీసు ఖాతాపై ఒకే వడ్డీని పొందుతారు. కనీస బ్యాలెన్స్ రూ.1000 టైమ్ డిపాజిట్ ఖాతాలో డిపాజిట్ చేయవచ్చు. గరిష్ట డిపాజిట్‌పై పరిమితి లేదు. పోస్టాఫీసులో మీరు జమ చేసిన డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుందని గుర్తించుకోవాలి. పోస్టాఫీసు అనేది ఒక ప్రభుత్వ వ్యవస్థ. దీనిని కేంద్రం నిర్వహిస్తుంది. పోస్టాఫీసులో జమ చేసిన ప్రతి డబ్బుకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఇటీవలి కాలంలో పెట్టుబడుల పట్ల ప్రజల్లో అవగాహన కూడా పెరిగింది. ప్రజలు తమ డబ్బును పోస్టాఫీసులతో పాటు బ్యాంకులలో కూడా పెట్టుబడి పెడుతున్నారు. బ్యాంకుల మాదిరిగానే, పోస్టాఫీసులో కూడా అనేక మంచి పథకాలు అమలు అవుతున్నాయి.

# కొన్నిసార్లు విన్ అవుతాం.. కొన్నిసార్లు ఫెయిలవుతాం.. రష్మిక స్టన్నింగ్ స్పీచ్



**ఈ విద్యా పురస్కారాల వేడుకలో రష్మిక మాట్లాడుతూ.. జీవితం అనేది ఒక నిరంతర ప్రయాణమని, ఇందులో ఎప్పుడూ ఒకేలాంటి ఫలితాలు రావని పేర్కొన్నారు.**

జీవితంలో కొన్నిసార్లు విన్ అవుతాం.. కొన్నిసార్లు ఫెయిలవుతాం.. కానీ ప్రతిసారీ నేర్చుకుంటాం. మీ జీవితాలలో మీరు కూడా నేర్చుకుని ఎదగాల--ని ఆకాంక్షించారు రష్మిక మందన్న. -ది దేవరకొండ ఫౌండేషన్- ఆధ్వర్యంలో అచ్చంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నేషనల్ క్రష్, స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ఎంతో స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. చదువుతో పాటు జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను ఎలా స్వీకరించాలో తనదైన శైలిలో వివరిస్తూ విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ విద్యా పురస్కారాల వేడుకలో రష్మిక మాట్లాడుతూ.. జీవితం అనేది ఒక నిరంతర ప్రయాణమని, ఇందులో ఎప్పుడూ ఒకేలాంటి ఫలితాలు రావని పేర్కొన్నారు. జీవితంలో మనం చేసే ప్రతి ప్రయత్నంలోనూ కొన్నిసార్లు విజయం సాధిస్తాం.. మరికొన్నిసార్లు ఓటమిని చవిచూస్తాం ... కానీ గెలిచినా, ఓడినా ఏమాత్రం కుంగిపోకుండా ముందడుగు వేయడం చాలా ముఖ్యం అని విద్యార్థులకు హితవు పలికారు. గెలుపోటములు అనేవి తాత్కాలికమేననీ.. నిరంతర శ్రమ మాత్రమే మనల్ని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే క్రమంలో ఎలాంటి ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేయకూడదని రష్మిక సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ... ఎన్నో సవాళ్లను దాటుకుని ఈ రోజు మెరిట్ స్కాలర్‌షిప్‌లు సాధించిన 180 మంది విద్యార్థులను రష్మిక పేరుపేరునా అభినందించారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి వేదికను అందించిన -ది దేవరకొండ ఫౌండేషన్- ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా కొనియాడారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విరోష్ ఈ వేదికపై విద్యార్థుల విజయాల వెనుక వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని రష్మిక గుర్తుచేశారు. ఈ రోజు పురస్కారాలు అందుకున్న పిల్లలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమ తల్లిదండ్రులకు.. గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జీవితంలో ఏ రోజూ నేర్చుకోవడం ఆపకూడదని, ప్రతి ఫెయిల్యూర్ నుంచి ఒక కొత్త పాఠం నేర్చుకుని ముందుకు సాగాలని రష్మిక మందన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ సహా స్థానిక నాయకులు, పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొన్నారు.



**గతంలో మెగాస్టార్ చిరంజీవి సైతం 'శ్రీ మంజునాథ' సినిమాలో శివుడిగా అద్భుతంగా నటించి మెప్పించారు.**

## శివుడి పాత్రలకు ఆయన మాత్రమే సెట్ అవుతారా? నెట్టింట కొత్త చర్చ!



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమాలో శివుడి పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ ఏకంగా రూ. 6 కోట్లు తీసుకున్నట్లు టాలీవుడ్‌లో గట్టి ప్రచారం సాగుతోంది. అయితే ఈ పాత్రకు అంత పెద్ద స్టార్ కంటే, బుల్లితెరపై శివుడిగా జీవించిన మోహిత్ రైనా అయితేనే వంద శాతం పర్ఫెక్ట్ గా సూట్ అయ్యేవాడంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ పోస్ట్‌లు పెడుతున్నారు. ఎన్ని కోట్లు పెట్టి పెద్ద స్టార్లను తెచ్చినా, శివుడు అనగానే అందరికీ గుర్తొచ్చేది మోహిత్ రైనా మాత్రమేనని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఆ వివరాలు చూద్దాం.. 'మహాదేవ్'గా గుండెల్లో నిలిచిన నటుడు: హిందీ సీరియల్ 'దేవోన్ కే దేవ్... మహాదేవ్' లో శివుడిగా నటించిన మోహిత్ రైనాను ఎవరూ అంత సులభంగా మర్చిపోలేరు. ఆయన ఆహార్యం, ఆ గంభీరమైన కటౌట్, భక్తిభావం ఉట్టిపడే ముఖ కవళికలు ఆ పాత్రకు అక్షరాలా సరిపోయాయి. ఇక ఆ సీరియల్ ఎంత పెద్ద సక్సెస్ అయిందో, శివుడిగా మోహిత్ రైనాకు అంతకంటే పెద్ద పేరు వచ్చింది. చిరంజీవి కంటే కూడా అతనే బెస్ట్ అంటున్న ఫ్యాన్స్: గతంలో మెగాస్టార్ చిరంజీవి సైతం 'శ్రీ మంజునాథ' సినిమాలో శివుడిగా అద్భుతంగా నటించి మెప్పించారు. ఆ పాత్ర కూడా జనాలకు బాగా నచ్చింది. అయితే, కొంతమంది ప్రేక్షకులకు మాత్రం శివుడు అనగానే అందరికంటే ముందే గుర్తొచ్చేది ఓన్లీ మోహిత్ రైనా మాత్రమే. ఇక అంతలా ఆయన తన నటనతో, రూపంతో ప్రజల మనసుల్లో గాఢమైన ముద్ర వేశారు. స్టార్ల కంటే క్యారెక్టరే ముఖ్యం: కేవలం క్రేజ్ కోసం, మార్కెట్ కోసం కోట్ల రూపాయలు గుమ్మరించి పెద్ద స్టార్లను పెట్టడం కంటే.. పాత్రకు న్యాయం చేసే నటులను ఎంచుకుంటే సినిమా రేంజ్ వేరేలా ఉంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అక్షయ్ కుమార్ లాంటి పెద్ద స్టార్ కంటే, శివుడి గెటప్‌లో పర్ఫెక్ట్‌గా ఒదిగిపోయే మోహిత్ రైనా లాంటి చిన్న నటుడు 'కన్నప్ప'కు మరింత ప్లస్ అయ్యేవాడనేది ఫ్యాన్స్ అభిప్రాయం. సోషల్ మీడియాలో నెటిజన్ల డిమాండ్ ప్రస్తుతం సోషల్ మీడియా వ్యాప్తంగా ఇదే అంశంపై పెద్ద చర్చ నడుస్తోంది. గ్రాఫిక్స్, భారీ రెమ్యునరేషన్ల కంటే ఆ క్యారెక్టర్‌లో ఉండే పవిత్రత, గాంభీర్యం ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలని నెటిజన్లు కోరుకుంటున్నారు. అందుకే అక్షయ్ కంటే మోహిత్ రైనా శివుడిగా వచ్చుంటే థియేటర్లలో పూనకాలు ఖాయమని ఫ్యాన్స్ గట్టిగా చెప్తున్నారు. సినిమాలో ఏ పాత్రకైనా నటుడి స్టార్ డమ్ కంటే ఆ రూపం, హావభావాలు కుదరడం చాలా ముఖ్యం. మరి ప్రేక్షకులు కోరుకుంటున్నట్లుగా రాబోయే రోజుల్లో అయినా మన మేకర్స్ స్టార్ల వెనుక పరిగెత్తడం ఆపి, పాత్రలకు సరిపోయే అసలైన నటులకు ఇలాంటి ఐకానిక్ రోల్స్ ఇస్తారో లేదో చూడాలి.

## అరుదైన రత్నం నువ్వే .. శ్రీలీలపై మిహికా బజాజ్ ఎమోషనల్ పోస్ట్ వైరల్!



టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో మార్మోగుతోంది. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు ఆమెకు బర్త్‌డే విషెస్ చెబుతుండగా, హీరో రానా దగ్గుబాటి సతీమణి మిహికా బజాజ్ చేసిన ప్రత్యేక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. శ్రీలీలను తన "ఫేవరెట్ గర్ల్" అంటూ సంబోధించిన మిహికా, ఆమె వ్యక్తిత్వం, కష్టపడే తత్వం, మంచితనంపై ప్రశంసల వర్షం కురిపించారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో శ్రీలీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిహికా, ఆమెను కేవలం విజయవంతమైన నటిగానే కాకుండా గొప్ప మనసున్న వ్యక్తిగా అభివర్ణించారు. ప్రతి రోజూ నీ చుట్టూ ఉన్నవారికి నువ్వు స్ఫూర్తిగా నిలుస్తావు. నీ కష్టపడే తత్వం, పని పట్ల అంకితభావం అందరికీ తెలిసిన విషయమే. కానీ నీలోని దయ, కరుణ, నిస్వార్థమైన ప్రేమ నిన్ను మరింత ప్రత్యేకంగా నిలబెడతాయి అంటూ మిహికా భావోద్వేగంగా రాసుకొచ్చారు. అంతేకాకుండా శ్రీలీలను అరుదైన రత్నం గా అభివర్ణిస్తూ, ఆమె లాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారని పేర్కొన్నారు. శ్రీలీల ఎనర్జీ లెవెల్స్‌పై కూడా మిహికా ప్రశంసలు కురిపించారు. ఆమె నిరంతరం పనిచేసే తీరు, అలసట తెలియని ఉత్సాహం నిజంగా సూపర్ హ్యూమన్ కెపాసిటీలా ఉంటుందని అన్నారు. మేము నిన్ను చంద్రుడి వరకు ప్రేమించి మళ్లీ తిరిగి వచ్చేంతగా ప్రేమిస్తున్నాం" అంటూ తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, శ్రీలీల-మిహికాల మధ్య ఉన్న సన్నిహిత బంధంపై నెటిజన్లు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం శ్రీలీల సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతున్నారు. తన డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, నటనతో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ల జాబితాలో చోటు సంపాదించుకున్నారు. తెలుగులో వరుస భారీ చిత్రాలతో అలరించిన శ్రీలీల, ఇప్పుడు తమిళ చిత్రసీమలో కూడా అవకాశాలు అందుకుంటున్నారు. ప్రముఖ హీరో ధనుష్ సరసన తెరకెక్కుతున్న 'డి55' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుండగా, 'పరాశక్తి' అనే మరో ప్రతిష్టాత్మక తమిళ ప్రాజెక్ట్‌లో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు.

## 'వారణాసి' కంటెంట్‌పై అభ్యంతరం...!

**వారణాసి సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. సినిమా విడుదలకు కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది. సరిగ్గా ఏడాదికి సినిమా విడుదల చేయబోతున్నట్లుగా ఆమధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.**

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులతో పాటు, పాన్ ఇండియా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'వారణాసి'. టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి అదిగో, ఇదుగో అంటూ ఏదో ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. ఇక వారణాసి సినిమా అఫిషియల్ సోషల్ మీడియా పేజీలను లక్షలాది మంది ఫాలో అవుతూ అప్‌డేట్స్ తెలుసుకుంటున్నారు. సినిమాకు సంబంధించిన పుకార్లు, ఇతర విషయాల గురించి ఎప్పటికప్పుడు క్లారిటీ ఇవ్వడం ద్వారా వారణాసి టీం ఫ్యాన్స్‌లో గందరగోళం లేకుండా చేస్తూ వస్తున్నారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో వారణాసి ఫాలోవర్స్ సంఖ్య భారీగా ఉంటుంది. అలాంటి ఇన్‌స్టా వారణాసి పేజీ ఇప్పుడు కనిపించక పోవడం చర్చనీయాంశం అయ్యింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వారణాసి సినిమా... సాధారణంగా ఇన్‌స్టాగ్రామ్‌లో అకౌంట్స్ డిలీట్ కావడం, అకౌంట్స్ సస్పెండ్ కావడం అనేది కామన్ విషయం. కానీ సెలబ్రిటీల అకౌంట్స్, సినిమాలకు సంబంధించిన అఫిషియల్ అకౌంట్స్ సస్పెండ్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ మూవీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ కావడం షాకింగ్‌గా ఉంది. వారణాసి టీం ఇప్పటికే అకౌంట్‌ను రికవరీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు అకౌంట్ ఎందుకు సస్పెండ్ అయ్యింది అనే విషయాన్ని తెలుసుకునేందుకు మెటా టీంతో వారణాసి టీం మెంబర్స్ చర్చలు జరుపుతున్నారనే సమాచారం అందుతోంది. అయితే వారణాసి టీం మెంబర్స్ షేర్ చేసిన కంటెంట్ విషయంలో అభ్యంతరాలు ఉండటం వల్లే అకౌంట్ ఏకంగా సస్పెండ్ అయ్యి ఉంటుందని చాలా మంది సోషల్ మీడియా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




మహేష్ బాబు, రాజమౌళి కాంబో... వారణాసి సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. సినిమా విడుదలకు కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది. సరిగ్గా ఏడాదికి సినిమా విడుదల చేయబోతున్నట్లుగా ఆమధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలను షేర్ చేయడం కోసం మేకర్స్ రెడీగా ఉన్నారు. ఇలాంటి సమయంలో అకౌంట్ సస్పెండ్ కావడం పట్ల అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో పెద్ద సినిమాలకు సంబంధించిన ఏ ఒక్క ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ అయిన దాఖలాలు లేవు. కంటెంట్ విషయంలో అభ్యంతరం వల్లే అకౌంట్ సస్పెండ్ అయ్యి ఉంటే మాత్రం అది కచ్చితంగా రాజమౌళి టీం పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సోషల్ మీడియాలో కొందరు మాట్లాడుకుంటున్నారు. వారణాసికి సంబంధించిన కీలక కంటెంట్ ఇప్పటి వరకు బయటకు రాలేదు. అయిన కంటెట్ పై అభ్యంతరం ఎలా ఉంటుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. నెట్టింట కొత్త చర్చ! పాన్ ఇండియా మూవీ వారణాసి రిలీజ్ డేట్... టెక్నికల్ ఇష్యూ కారణంగా ఇన్‌స్టా పేజ్ సస్పెండ్ అయ్యిందే తప్ప కంటెంట్ విషయంలో జరిగిన తప్పు వల్ల అయ్యి ఉండదని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. జక్కన్న టీం కి ఉన్న నెట్వర్క్ కారణంగా కచ్చితంగా ఇన్‌స్టాగ్రామ్‌లో తిరిగి వారణాసి అఫిషియల్ పేజ్ కనిపించే అవకాశం ఉందని, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు అంటున్నారు. మొత్తానికి వారణాసి టీం అధికారికంగా రన్ చేస్తున్న ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ కావడం అనేది కన్ఫర్మ్. ఈ విషయమై జక్కన్న, ఆయన టీం ఎలా స్పందిస్తారు అనేది చూడాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విరోష్ మహేష్ బాబు, ప్రియాంక చోప్రా ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో రామాయణం కథ అంతర్లీనంగా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. అయితే జక్కన్న నుంచి ఇప్పటి వరకు ఆ విషయమై ఎలాంటి క్లారిటీ రాలేదు. సినిమా ఎలా ఉండబోతుంది అనే విషయమై చిన్న హింట్ కూడా మేకర్స్ లీక్ చేయడం లేదు. వారణాసి సినిమాను అన్ని అనుకున్నట్లుగా జరిగితే 2027, ఏప్రిల్ 7న విడుదల చేయబోతున్నారు. జక్కన్న సినిమాల్లో ఏ ఒక్కటి అనుకున్న సమయంకు విడుదల కాలేదు. కనుక వారణాసి సినిమా సైతం వచ్చే ఏడాది చివరి వరకు వాయిదా పడుతూ వచ్చే అవకాశాలు ఉన్నాయని కొందరు అంటున్నారు. ఈ సారి ఆ సెంటిమెంట్ బ్రేక్ చేస్తాడేమో చూడాలి.

## రిస్క్ చేస్తూనే ఫుల్ సపోర్ట్.. విక్రమ్ కు కలిసొస్తుందా?

**విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ తో రీసెంట్ గా చియాన్ 63 ప్రాజెక్ట్ స్టార్ట్ చేశారు.**



ఒకప్పుడు స్టార్ హీరోల రెమ్యూనరేషన్లే సినిమాల బడ్జెట్ లో ఎక్కువ శాతం! సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా హీరోలకు ఫిక్స్ చేసుకున్న రెమ్యునరేషన్ మాత్రం అందేది. కానీ ఇప్పుడు పరిస్థితులు మెల్లమెల్లగా మారుతున్నాయి. సినిమాల రిజల్ట్స్ ఎవరూ గెస్ చేయలేకపోతున్న వేళ.. స్టార్ హీరోలు నిర్మాతల పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. అలాంటి హీరోల లిస్ట్ లో తాజాగా చియాన్ విక్రమ్ పేరు కూడా చేరింది. విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ తో రీసెంట్ గా చియాన్ 63 ప్రాజెక్ట్ స్టార్ట్ చేశారు. సత్య జ్యోతి ఫిలింస్ నిర్మిస్తున్న ఆ యాక్షన్ ఎంటర్టైనర్ షూటింగ్ ఇటీవల మొదలైంది. అయితే ఆ సినిమా విషయంలో కథతో పాటు బిజినెస్ పరంగా విక్రమ్ తీసుకున్న నిర్ణయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవలి కాలంలో విక్రమ్ నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాయి. నటుడిగా ఆయనకు ఉన్న ఇమేజ్, అభిమానుల్లో ఉన్న ఫేమ్ మాత్రం తగ్గకపోయినా, మార్కెట్ పరంగా ఎదురైన సవాళ్లు మాత్రం వాస్తవం. అలాంటి పరిస్థితుల్లో నిర్మాతలపై భారం పడకుండా ఉండేందుకు విక్రమ్ ప్రాఫిట్ షేరింగ్ విధానాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఆ విధానంలో భాగంగా ఆయన ముందు తక్కువ పారితోషికం తీసుకుని, మిగిలిన దాన్ని సినిమా రిజల్ట్ పై ఆధారపడి పొందనున్నారు. నాన్ థియేట్రికల్ డీల్స్, విడుదల తర్వాత వచ్చే లాభాల్లో వాటా రూపంలో అందుకోనున్నారని సమాచారం. సినిమా విజయవంతమైతే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. రిజల్ట్ ఆశించినట్లు లేకపోతే ఆదాయం కూడా తగ్గుతుంది. అంటే నిర్మాతలతో పాటు రిస్క్ కూడా పంచుకునేందుకు విక్రమ్ సిద్ధమయ్యారన్న మాట. దీంతో ఇప్పుడు ఇలాంటి ఆలోచనను పాజిటివ్ ఎలిమెంట్ గా చూస్తున్నారు. భారీ రెమ్యునరేషన్ కారణంగా నిర్మాతలు ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో స్టార్ హీరోలు కూడా సినిమా విజయంపై పూర్తి బాధ్యత తీసుకుంటున్నారనే చెబుతోంది. ఇక విక్రమ్- ఆనంద్ శంకర్ కాంబినేషన్ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. గతంలో వీరి కలయికలో వచ్చిన ఇంకొక్కడు మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. చాలా ఏళ్ల తర్వాత ఆ కాంబో మళ్లీ రిపీట్ అవుతుండటంతో కొత్త సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈసారి మరింత పవర్ ఫుల్ యాక్షన్ కథను ఆనంద్ శంకర్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ వీడియోలో విక్రమ్ ను డేంజరెస్ కుక్ రోల్ లో పరిచయం చేసిన తీరు ఆసక్తిని పెంచింది సాధారణ వ్యక్తిలా కనిపించే పాత్ర వెనుక మరో యాంగిల్ దాగి ఉందనే సిగ్నల్స్ కనిపించాయి. విక్రమ్ మరోసారి సరికొత్త మేకోవర్ తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సంతోష్ నారాయణన్ మ్యూజిక్, ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫీ, రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ సినిమాకు ఎక్స్ ట్రా అసెట్స్ గా మారనున్నాయి. అయితే పాత్రల విషయంలో రిస్క్ చేయడానికి ఎప్పుడూ వెనుకాడని విక్రమ్.. ఇప్పుడు బిజినెస్ పరంగా కూడా అదే ధైర్యాన్ని చూపిస్తున్నారు. నిర్మాతలకు ఫుల్ సపోర్ట్ ఇస్తూనే, సినిమా సక్సెస్ తన విజయంగా మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మరి కొత్త ప్లాన్ విక్రమ్ కు స్ట్రాంగ్ కమ్ బ్యాక్ అందిస్తుందో లేదో చూడాలి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559